# కాన్ఫరెన్సులు అనబడే తిరునాళ్ళ కథలు

కవన శర్మ

**ఉపోద్ఘాతం:**

ఒక ఆలోచనా బడి ప్రకారం "విడిగా ఏమీ చెయ్యలేని ప్రముఖులు కలసి ఏమీ చెయ్యటానికి వీలవదు అని జమిలిగా తీర్మానించే సభలు—కాన్ఫరెన్సులు"


మరో ఆలోచనాబడి ప్రకారం "ఎప్పుడూ ఏమీ చెయ్యని ఎక్కువమంది, కొద్దిగా చేసి నందుకుగాను కొంతమందిని విమర్శించే సభలు ఈ 'కాన్ఫరెన్సులు'" కాన్ఫరెన్సులు ఏమైనా కాకపోయినా అవి ఏ ఆదర్శాలు సాధించటానికైతే ఏర్పాటుచేస్తారో అవిమాత్రం అక్కడ కాగడా వేసి వెదకినా కనిపించవు.

భారతదేశం అన్నివిధాల వెనకాతలబడింది. ఉన్నమాటంటే మనకి కోపం అందుకని మన దేశానికి "అభివృద్ధి చెందుతున్న దేశం" అంటూ పేరుపెట్టుకున్నాం ఈ అభివృద్ధిచెందుతున్న దేశాలలో శాస్త్రం(సైన్సు) మరియు (అండ్) సాంకేతిక విజ్ఞానం (టెక్నాలజి) లకి ప్రాముఖ్యం పెరిగింది. ఎస్ అండ్ టి అంటూ దానికి మంత్రుల్ని, సెక్రటరీలను ప్రభుత్వం హడావిడిగా ఏర్పాటు చేసింది దానికి అనుబంధంగా ఆర్ (రిసెర్చ్) అండ్ డి (డెవలప్‌మెంట్) అంటూ మరి కొంత హడావిడి జరుగుతోంది.

కొత్తగా ఏర్పడ్డ మంత్రులు "మాకు మినిస్ట్రీలు రాగానే అవి పోతాయేమోనని భయపడి స్పేస్‌రేస్‌గా తయారయ్యాం అటువంటి మాకు సైంటిస్టులే వెన్నెముకలు" అంటూ దేశసేవకోసం నినాదాలిచ్చారు. ఈ విజ్ఞులు ఎప్పటికైనా తమ నెత్తిమీది బరువు దింపుతారని సామాన్యులు ఎదురుచూస్తున్నారు ఏదైన చిన్నవిషయంలో, అతి చిన్న పరిశోధన జరిగితే "ఇంతంత చిన్న బుర్రలకి అంతంత పెద్ద ఆలోచనలు ఎల్లా వస్తాయో!" అంటూ సైంటిస్టులనమ్మాసి ప్రజలు గౌరవ పూర్వకంగా ఆశ్చర్యపోతారు.

దేశంలో సైంటిస్టులు, ఇంజినీర్లు ఎడాపెడా రిసెర్చి చేసిపారేస్తున్నారు ఏడాదికో సారో రెండుసార్లో ఢిల్లీలోనో, కాశ్మీర్‌లోనో కల్సుకుంటుంటారు ఆ సమావేశాల్ని కాన్ఫరెన్సులంటారు దేశంలో ఇటువంటివే రకరకాల సభలనీ, మరేవో అనీ తిరునాళ్ళు జరుగుతూనే ఉన్నాయి. వాటి గురించి నాకంతగా తెలియదు కాని సైంటిస్టుల కాన్ఫరెన్సులు మన దేశంలో ఎల్లా జరుగుతాయో కొంత చూసాను చూడనిది, ఇతర్లవద్ద విన్నాను.

కన్నది, విన్నది స్పష్టంగా చెప్తాను పాఠకులు చదవటానికి వీలుగా అతిశయోక్తులు కలిపాను అక్కడక్కడ. నిప్పు లేకుండా పొగరాదు నిజం లేకుండా కథ రాదు



**ప్రారంభం!**

## కథా ప్రారంభం

మణి "సినిమా కెళ్దామండి" అని ముద్దుగా అడిగింది. ఎవరికైనా పెళ్ళాం అంటూ ఉన్నాక, ఆ పెళ్ళాం చిన్న కోరికలు కోరకుండా ఉండదుకదా!

"నాకు వీలవదు" అన్నాడు డాక్టర్ గోపాల్రావ్ ఉరఫ్ గోపన్న. మణి చిన్నబుచ్చుకుంది తనేమన్నా శేషగిరి పెళ్ళాం శకుంతలలాగా చీరలు కావాలందా ? నగలు కావాలందా ? కేవలం ఒకే ఒక పంధొమ్మిది రీళ్ల తెలుగు సినిమా చూద్దాం అని ముద్దుగా అడిగింది. దానికి "నాకు వీలవదు" అంటూ గిరీష్ కర్నాడ్ సినిమాల్లోలాగా రెండు మాటల డైలాగు చెప్పేసి మొగుడు పుస్తకంలో తల దూరిస్తే మణికి ఏడుపొచ్చింది.

అమెరికాలో గోపాల్రావ్ పిహెచ్. డి. చేస్తుంటే పాచి పన్దగ్గరనుంచి పాకీ పన్దాక చేసిందే కాని నోరెత్తిందా! మణికి అమెరికా దేశం నచ్చలేదు అక్కడ మల్లెపూలు లేవు. తెలుగు సినిమాలు లేవు. లేవంటే లేవనికాదు ఎప్పుడో వస్తాయి అందుకని గోపాల్రావు చదువైపోగానే "ఇండియా వెళ్లిపోదాం. మా నాన్న ఒక్కడే ఉన్నాడు." అంటూ పోరు పెట్టింది.

గోపాల్రావు ఇండియా తిరిగొచ్చేసరికి ప్రభుత్వం సి, ఎల్, ఆర్, డి, యస్, టి, ఇ లాంటి అక్షరాలతో గారడి చేసి, రక రకాల వరసలలో వ్రాసి, వరుసకో సంస్థ స్థాపించి వరసలో నిలబెట్టింది. గోపాల్రావు మేనమావ, మణి తండ్రి అయిన సదరు సిద్దయ్య మెరిట్ చూసి ఉద్యోగాలిచ్చే రోజులు ముందున్నాయని, ప్రస్తుతం మంత్రుల్ని జూసి ఉద్యోగాలు తెచ్చుకోవాలని గ్రహించి అల్లుడిని వెంట బెట్టుకుని అందర్ని జూసొచ్చాడు శాస్త్రజ్ఞులలో ఎ, బి, సి, డి, ఇ, అంటూ కులాలున్నాయి. అందులో బి కులంలో గోపాల్రావుని చేర్చుకున్నారు

కోతికి కొబ్బరికాయ దొరికింది. ఉద్యోగం వచ్చినప్పటినుంచి గోపాల్రావు దిదీ వరస "నాకు టైము లేదు. నేను లాబ్‌కి వెళ్లాలి భోజనం అక్కడికే పంపు. సినిమాకి మీ నాన్నన్దీసుకువెళ్లు" అనడం మొదలు పెట్టాడు. మణి మనస్సీరోజు కష్టపడింది ఆ పిల్ల మనస్సు కష్టపడగానే ఆ పిల్ల తండ్రైన సిద్దయ్య తాలూకు పితృ హృదయం బాధపడింది.

"అమ్మాయంతగా ముచ్చట పడుతుంటే సిన్మాకి తీసుకుపోరాదేంటి గోపన్నా !" అంటూ మేనల్లుడిని మందలించాడు.

"నాకు బోలుడు పనుంది పేపర్ రాయాలి. ఇండియన్ ఇంకుతో ట్రేసింగ్ షీట్లమీద బొమ్మలు గీయించి, అమ్మోనియా ప్రింట్లు తీయించాలి స్లైడ్లు చేయించాలి. ఆ పైన పేపర్ ప్రెజెంట్ చెయ్యటం ప్రాక్టీస్ చెయ్యాలి." అంటూ వివరించాడు గోపన్న

"ఏంటేంటి ?" అని అడిగాడు సిద్దయ్య అర్థంకాక

"వచ్చే నెల నాకు ఢిల్లీలో కాన్ఫరెన్స్ ఉంది" అన్చెప్పాడు గోపన్న.

"వచ్చే నెల కదా! ఈ రోజు సిన్మాకి పోతే ఏంరా ? ఆ తిరునాళ్ల కెళ్లేఓళ్లంతా నీలాగే నెల్రోజుల ముందునుంచి బెంగెట్టుకుంటారా !" అన్నాడు సిద్దయ్య "నీది మరీ చోద్యం" అన్న ధోరణిలో ఆపైన 'అలాగైతే రోజుకో కాన్ఫరెంచు కెళ్లే సుబ్బారెడ్డి ఈ పాటికి కడుపులో గుబులికి చచ్చిపోయేవోడు."

"అవి వేరు ఇవి వేరు ఇవి సైన్సు కాన్ఫరెన్సులు. ఇక్కడ విజ్ఞానానికి సంబంధించిన విషయాలు మాట్లాడ్తారు ఒకడు మాట్లాడేది తప్పో ఒప్పో గ్రహించగలిగిన శాస్త్రవేత్తలు సభనిండా ఉంటారు. నోటి కొచ్చింది మాట్లాడ్తే, పుస్తకాలలో కెక్కించి, ఏకిపారేస్తారు. నువ్వు చెప్పేవి పొలిటీషియన్ల కాన్ఫరెన్సులు అక్కడేంచేసినా చెల్లుతుంది. నువ్వన్నట్టవి తిరునాళ్లే" అన్నాడు గోపన్న నేను నీతో కొన్ని విషయాల్లో పూర్తిగా ఏకీభవిస్తానన్న ధోరణిలో.

"ఓషోష్ ! మీ కాన్ఫరెంచులు తిరునాళ్ళ కావా ? సైంటిఫిక్కోళ్ల విషయం నాకేం దెలియదనుకున్నావా ? నేనూ నువ్వు దేశమంతా దిరగలేదా? ఇక్కడ సైంటిక్కోళ్ల యావారం చూసి నీ తల్దిరగ లేదా ? అందుకని ఆ మాటలు కట్టిపెట్టి, అమ్మాయితో, సిన్మాకి వెళ్లు" అంటూ మణి పక్షం పలికాడు సిద్దయ్య.

"చూడు మావయ్యా ! ఇది నే నిండియాకి తిరిగొచ్చాక జరగబోతున్న మొదటి కాన్ఫరెన్సు ఇందులో నే నిచ్చే 'ఇంప్రెషన్'నిబట్టి నా విలువ ఆధారపడి ఉంటుంది దానిమీద నా భవిష్యత్తాధారపడ్తుంది. కనుక నేను సినిమాకి వెళ్లను." అని నిక్కచ్చిగా, ఆపైన పెరట్లోకి వెళ్లి నీళ్ల కాగు కిందపెట్టిన కట్టె విరిచి, పక్కనున్న కుండ బద్దలు కొట్టి మరీ చెప్పాడు.

"పోరా పిచ్చి సన్నాసి ! అమెరికా వెళ్లొచ్చిన వాళ్లకి మతిగాని పోతుందేంట్రా ! ప్రెమోషన్లకి కాన్ఫరెంచులకి సంబంధమేంట్రా !" అని నవ్వాడు సిద్దయ్య.

"అక్కడికి మా ఫీల్డులో ఉన్న పెద్దవాళ్లందరు వస్తారు" అన్నాడు గోపన్న మొండిగా.

"ఆ మాటన్నావ్ బాగుంది ఆళ్లన్నమ్మకో. అంతేగాని పేపర్లు, ప్రెజెంట్ చెయ్యడాలు అని పెట్టుకోకు. అందరు పేపర్ల గొడవలోపడి కొట్టుకుంటుంటే ఆళ్లని పట్టించుకునేదెవరు ?" అన్నాడు సిద్దయ్య, మేనల్లుడికి బాగుపడే మార్గం చూపుతూ.

గోపన్న, సిద్దయ్య మావతో ఏం జెప్పినా చెవిటివాడి చెవులో శంఖం ఊదటంతో సమానమే ననుకుని ఊరుకున్నాడు. ఆపైన భార్యని "మణీ ! ప్లీజ్ అండర్‌స్టాండ్‌మీ !" అని బతిమాలుకున్నాడు. చెట్టంత మొగుడు ప్రాధేయపడ్తుంటే మణి కరిగిపోయింది. "ఓకే ! డాలింగ్" అంది.

*18-4-75*
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
రాక్షసనామ ఉగాది సంచికగా
కొన్ని ప్రత్యేక ఆకర్షణలతో
వె లు వ డు తు ం ది

## డెప్యుటేషన్ కథ

గోపాల్రావ్ కష్టపడి తను ఇండియాకు వచ్చాక చేసిన రిసెర్చినంతా క్రోడీకరించి ఒక పేపరు వ్రాసాడు అది ఇతగాడు వ్రాస్తున్నన్ని రోజులు ఇతనిపైనున్న డాక్టర్ గాలం రామరాజు "వాట్ షేప్ అవర్ పేపర్ ఈజ్ టేకింగ్" అంటూ పలకరించేవాడు రామరాజు సైంటిస్టు ఇ. రామరాజుకి రాయల్ వుయ్ వాడటం అలవాటుంది. అందుకని గోపాల్రావ్ ఊరుకున్నాడు.

ఓ రోజున డాక్టర్ గాలం "ఎప్పుడు పంపిద్దాం మన పేపర్" అని అడిగాడు గోపాల్రావుని. రామరాజు అమెరికా వెళ్లినప్పుడు వాళ్ళు అతని పేరుని గల్లంతు చేసి రామ ఆర్ గాలం చేసూరుకున్నారు

గోపాల్రావ్‌కి డాక్టర్ గాలం తన పేపరు కోసం గాలం వేస్తున్నాడన్న అనుమానం వచ్చి "నా పేపరు తాలుకు ఎడ్వాన్స్ కాపీలు కాన్ఫరెన్స్ కన్వీనర్‌కి పంపాను. దాని ఒరిజినల్ మీ ద్వారా పంపుదామనే ఇప్పుడు మీ దగ్గరకు వచ్చాను" అంటూ గోపాల్రావ్ ఆ కాపీ గాలం ముందు పడేసాడు. గాలం పేపర్ మీద గోపాల్రావ్ పేరే కాని తన పేరు లేకపోడం గమనించి భృకుటి ముడిచాడు పెదవి విరిచాడు గోపాల్రావ్ ముందు జాగ్రత్తలో ఉన్నాడు. ఇప్పుడు చేసేందు కేమీలేదు అందుకని

"అల్లాగే పంపుతాను." అన్నాడు.

"నన్ను, డెప్యుటేషన్‌కి రికమెండ్ చెయ్యాలి మీరు. మన ఆర్గనైజేషన్ తరపున కాన్ఫరెన్సుకి నేను డెలిగేట్‌గా వెళ్లాలనుకుంటున్నాను."

"అహా ! చూద్దాం" అన్నాడు, గాలం చేద్దాం అనలేదు అమెరికాలో వీలుకాకపోతే నిర్మొహమాటంగా వీలవదని చెప్తారు. అందుకని, రికమెండు చేస్తాడన్న ధైర్యంతో ఇంటికి వెళ్లాడు.

ఓ వారం రోజులు పోయాక గాలం లాబ్ అటెండర్ని రిజర్వేషన్లకై రైల్వే స్టేషన్‌కి పంపాడు. సరిగ్గా అదే సమయంలో గోపాల్రావ్‌కి తను కాన్ఫరెన్స్‌కు పంపిన పేపర్లో చేసిన స్టేట్‌మెంటు గురించి ఓ చిన్న అనుమానం వచ్చింది. నిజానికి ఆ అనుమానం ఈ క్రితం రోజు రాత్రే వచ్చింది. అందుకనే రాత్రి "తెల్ల చీర కట్టుకున్న దెవరికోసము, మల్లెపూలు ముడుచుకున్న దెవరికోసము" అంటూ మణి భావగర్భితంగా పాటలు పాడుతున్నా చెముడు నటించి తన స్టేట్‌మెంట్ తప్పో ఒప్పో తేల్చి చెప్పగల ప్రయోగాన్ని మనస్సులో నిర్మించుకున్నాడు

అందుకని తెల్లారగానే లాబ్‌కి పరిగెత్తాడు. ఎక్స్‌పరిమెంటల్ రిగ్‌లో మల్టిపుల్ ఛానెల్ యు. వి. రికార్డర్ కావాల్సి వచ్చింది. అది అటెండర్ ఎక్కడో పెట్టాడు. గోపాల్రావ్ అటెండర్ కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు. మధ్యాహ్నం ఒంటిగంటయ్యేసరికి అటెండర్ వచ్చాడు. గోపాల్రావ్ అమెరికాలో చాకుల్లాంటి ఆడ అసిస్టెంట్లచేత పని చేయించుకువచ్చాడు వాళ్ళు తొమ్మిదంటే తొమ్మిదింటికే వచ్చేవారు. ఎనిమిదంటే ఎనిమిదింటికే వచ్చేవారు గోపాల్రావ్ అటెండర్ మీదందుకని ఎగిరిపడ్డాడు.

"అటెండరూ ! అటెండరూ ! నువ్వెందుక

# కాన్ఫరెన్సుల తిరునాళ్ల కథలు

టైముకి లాబ్‌కి రాలేదు'' అని అడిగాడు గోపాల్రావ్.

''రాజుగారు రైలు స్టేషన్‌కి వెళ్లి, ఢిల్లీకి రిజర్వేషన్లు చేయించుకురమ్మన్నారు ఢిల్లీ రైళ్ల కౌంటర్ దగ్గర ఎంత క్యూ వుంటుందో మీకు తెలియదా ? అందుకని ఆలస్యం అయింది'' అన్నాడు అటెండర్.

అక్కడితో గోపాల్రావ్, గాలం దగ్గరకు వెళ్లి ''డాక్టర్ గాలం, డాక్టర్ గాలం మీరెందుకు అటెండర్ని రైలు స్టేషన్‌కి పంపారు'' అని అడిగాడు

గాలం ఫెళఫెళా నవ్వాడు ''బాగుంది. మనం అటెండర్ని రైలు స్టేషన్‌కి పంపకపోతే, వాళ్లు రిజర్వేషన్ల గుమస్తాని మన లాబ్‌కి పంపుతారా ?'' అని అడిగాడు.

''మీ పర్సనల్ పనిమీద లాబ్ అటెండర్ని పంపటం అదేం ధర్మం ?''

''నా పర్సనల్లా ! భలేవారే ! ఢిల్లీలో ఏదో కాన్ఫరెన్స్ వుంది మన ఆర్గనైజేషన్ నన్నక్కడికి డెలిగేట్‌గా పంపుతోంది. కనీసం ఆర్గనైజేషన్ పనిమీద ప్రయాణం చేస్తున్నప్పుడైనా, అటెండర్ని పంపకపోతే ఎట్లా? నే వెళ్లాలా ? నాకేంపట్టింది ఆ మాటకొస్తే నాక్కోపంవస్తే ఢిల్లీ వెళ్లటం మానేస్తాను ఆ'' అన్నాడు గాలం

గోపాల్రావ్‌కి హఠాత్తుగా గుర్తుకువచ్చింది, కాన్ఫరెన్స్‌కి వెళ్లటానికి తనూ రిజర్వేషన్లు చేయించుకోవాలని అసలు విషయం మర్చిపోయి ''నా డెప్యుటేషన్ మాటేమైంది ?'' అని అడిగాడు.

''ఏమవాలి ?'' అంటూ ఆశ్చర్యం నటించాడు గాలం.

''మిమ్మల్ని రికమెండు చెయ్యమని కోరాను కదా !'' అన్నాడు గోపాల్రావ్ నిజంగా ఆశ్చర్యపోతూ

''మీరోసారి అట్లాంటిదేదో అన్నారు మీరు మళ్లీ ఆ విషయం గురించి ఎత్తలేదు దాన్దేముంది గాని, పైకి మీరా విషయం ఉత్తరం రాసారా ? అదే డెప్యూట్ చెయ్యమని రిక్వెస్ట్‌చేస్తూ'' అంటూ అమాయకంగా అడిగాడు గాలం.

''మీరు రాస్తారనుకున్నాను ''

''మీరు పేపరు డైరెక్ట్‌గా కాన్ఫరెన్స్‌కి పంపినట్టే పైకికూడా అల్లాగే మీరు డైరెక్టుగా రాసారనుకుని అశ్రద్ధ చేసాను మీరోసారి నాకావిషయం గుర్తు చెయ్యాల్సింది'' అంటూ అసలు రంగు బయట పెట్టాడు

''కనీసం మీరు కాన్ఫరెన్స్‌కి వెళ్లటానికి అనుమతికోరినప్పుడైనా మీకు నా విషయం గుర్తు రాలేదా ?''

''రాలేదు''

''ఎట్లా రాకుండా ఉంటుంది ?'' ఈసారి గోపాల్రావ్ తీవ్రంగా అడిగాడు.

డాక్టర్ గాలానికి కోపం వచ్చింది ''మీకు తన కోపమె తనశత్రువు అన్న పద్యం రాదా ? మీ పనుల విషయంలో మీరే శ్రద్ధతీసుకోనప్పుడు నేను తీసుకుంటానని ఎట్లా అనుకున్నారు '' అని చిందులొత్క్కాడు గోపాల్రావ్ ఏదో చెప్పబోతే ''మీతో ఇంతవరకు మాట్లాడిందే ఎక్కువ మీకు నేను సమాధానం చెప్పకోవాల్సిన అవసరం నాకు లేదు '' అంటూ గాలం అక్కడనుంచి విసవిసా వెళ్లిపోయాడు.

గోపాల్రావ్ ఇంటికి వెళ్లి రెండు ఆస్ప్రిన్ మాత్రలు వేసుకున్నాడు ఈ అలవాటుకూడా అమెరికాలో అయిందే

''ఆఫీసులో ఏమైనా గొడవైందా గోపీ'' అని అడిగింది మణి గోపాల్రావ్ జరిగిన కథ చెప్పాడు ఆపైన ''గాలం గారల్లా ఎందుకు మాట్లాడాడో తెలియదు'' అని ఆలోచనలో పడ్డాడు.

''ఏంటమ్మాయి, గోపన్నేంటో అంటున్నాడు'' అంటూ రంగంలోకి వచ్చాడు సిద్దయ్య. మణి గోపాల్రావ్ తనతో చెప్పినదంతా పూసగుచ్చి తండ్రితో చెప్పింది

''ఓష్ ఇంతేకదా ! నేదెల్సుకొచ్చి జెప్తాగాని నువ్వమ్మాయిన్దీసుకుని సిన్మాకెళ్లు'' అని గోపన్నని అనునయించి ఆజ్ఞాపించాడు

మణి తండ్రికేసి కృతజ్ఞత నిండిన కళ్లతోను, గోపీకేసి అనురాగం నిండిన కళ్లతోను చూసింది గోపీ కరిగిపోయాడు ఆ మూడ్‌లో మణి పిచ్చిది అనుకున్నాడు పాపం మణిని సినిమాకి తను తీసుకెళ్లకపోతే ఎవరు తీసుకెళ్తారు, అది తనవిధి అనుకున్నాడు అందుకని మణితో ''తయారవు'' అన్నాడు మణికళ్లు ఆనందంతో మెరిసిపోయాయి మణిమ్మాసి ''పిచ్చిపిల్ల'' అనుకున్నాడు సిద్దయ్య అభిమానంగా.

నీలంచీర, నీలం రవిక, నీలం గాజులు, నీలం రాళ్ల నెక్లెస్, నీలం చెప్పలు వేసుకుని, నీలం బొట్టు పెట్టుకుని మణి తయారైంది (ఈ రచయిత కథల్లో ఇవేం ఉండవని, అందుకనే బోరు కొడుతున్నాయని అనగా విని బాగుపడదామనే ఉద్దేశంతో ఈ వర్ణన ఇరికించాను ) గోపన్నకూడా తెల్ల పాంటుమీద నీలం ఇంకుమచ్చ, తయారవుతున్న మణిని దగ్గరగా తీసుకున్నప్పుడు మణి పెట్టుకున్న నీలంబొట్టు అంటుకున్న తెల్లచొక్కా వేసుకుని మణికి మాచింగ్‌గా తయారయ్యాడు

''అదేమిటి గోపీ! మంచిబట్టలు వేసుకోండి'' అంటూ మణి గారాలు పోయింది ఆపైన పిసరంత నీలంఉన్న టెరికాటన్‌పాంటు, నీలం టెరిలిన్‌షర్టు, నీలం టై, మొసలిచర్మం జోళ్లు ఇచ్చి వేసుకోమంది అవన్నీ వేసుకుని రెండంగుళాల వెడల్పున బెల్టు పెట్టుకున్నాడు (రచయిత మరో మెట్టు పైకి వెళ్లాడు మగవాళ్లకి కూడా ఫాషన్లు మప్పుతున్నాడు)

సిద్దయ్య ఆ సాయంత్రం తనకితెల్సిన కృష్ణంరాజు దగ్గరకి వెళ్లి ''గాలం రామరాజు మీ చుట్టాలాయనేగదా ! మావాడినెందుకో అల్లరి పెట్టాడుట కనుక్కుని నాకు చెప్పాలి'' అంటూ కోరి. ''రెండ్రోజులు పోయాక వచ్చి కన్పిస్తాను'' అని సెలవు తీసుకున్నాడు అన్నమాట నిలబెట్టుకుని మూడోరోజు సిద్దయ్య కృష్ణంరాజు దగ్గరకు వెళ్లి అసలు విషయం కనుక్కుని వచ్చాడు.


సిద్దయ్య ఆరోజురాత్రి భోజనాలు అయ్యాక మొదట్నో అనుకున్న ప్రకారం రత్తింటికి వెళ్లకుండా తెలుసుకున్న కథ గోపన్న చెవినెయ్యడానికి నిశ్చయించుకున్నాడు ''నాకు త్యాగాలు చెయ్యడం వచ్చు'' అనుకుని మురిసిపోయాడు

''అమ్మాయి ! అల్లుడెక్కడ ?'' అని మణిని అడిగి మేడమీదున్నాడని తెలుసుకుని తనూ మేడమీదకు వెళ్లాడు. ఓ పెద్ద పొగాకుకాడ మధ్యకు చీల్చి పొడుగ్గా చుట్ట చుట్టాడు. దాన్ని రెండు చేతులమధ్యా పెట్టి దొర్లించాడు. పటుక్కున చివర కొరికాడు ఆ కొరికిన ముక్క కాస్సేపు బుగ్గనుంచుకుని ఆపైన ఉమ్మేసాడు ఇదంతా చేస్తూ గోపన్నొకంట కనిపెడ్తూనే ఉన్నాడు.

''తెల్సుకున్నావా మామయ్యా ?'' అని అడిగాడు గోపన్న. అది సిద్దయ్య క్కావలసిన ప్రశ్న.

''ఏ విషయం ?'' అని అడిగాడు సిద్దయ్య.

(30వ పేజీ చూడండి)



## అహం – అనురాగం

అతని కథ వింటూనే శ్యామల మనసు కరగిపోయింది

తెల్లవారగానే శుభ్రంగా స్నానంచేసి జరీచీర కట్టుకుని, నుదుట ఎర్రని కుంకుమ పెట్టుకుని మందులు, పాలు తీసుకుని అశ్వని మంచం దగ్గరకు వచ్చింది శ్యామల

ఆమెవెనుకనే బాబుచెయ్యి పట్టుకు వచ్చేడు రవి

అశ్వని వాళ్ల ముగ్గురినీ మార్చి మార్చి మూసేడు అతని ముఖంలో సంతోషం, తృప్తి విరిసినయ్

"అమ్మా! శ్యామలా! వచ్చేవా అమ్మా? రవినింక ఎన్నడూ వదిలిపెట్టి వెళ్లకమ్మా రవి ఈ ఏడు సంవత్సరాలూ తల్లిలేని పిల్లవాడిలా ఎలా తల్లడిల్లిపోయేడో తెలుసా? చూడు రవీ శ్యామల అచ్చు నే నూహించుకున్నట్లే వున్నది నిజంగా నువ్వు చాలా అదృష్టవంతుడివి ఇంతటి ఉత్తమురాలిని వదిలిరావటానికి నీకు మనసెలా ఒప్పిందయ్యా ఔనులే అదీ ఒకందుకు మంచిదే అయింది నువ్వు యిల్లు వదలి రాకపోతే నాకు నీవంటి తమ్ముడు దొరికేవాడు కాదుకదా సరే జరిగిందేదో జరిగిపోయింది ఇప్పటికైనా కుదురుగా యింటిపట్టున వుండు శ్యామలను ఒక్క క్షణం కూడా వదిలిపెట్టకు పాపం! శ్యామల చూడు ఎంత నీరసంగా వుందో! ఈ యేడేళ్లూ నీకోసం ఎంతగా దిగులు పెట్టుకుందో! ఆడదాని కళ్లలో కన్నీళ్లు తిరగటం ఏ మగవాడికీ శుభంకాదు రవీ! యివన్నీ యిప్పుడే ఎందుకు చెప్తున్నానంటే – మళ్లీ ఏ క్షణంలో నా ప్రాణం గుటుక్కుమంటుందోనని"

"ఊరుకోండి మీకు తప్పకుండా నయమవుతుంది మీరు బ్రతుకుతారు" అంది శ్యామల రుద్ధకంఠంతో

"నాకూ బ్రతకాలనేవుంది అమ్మా! కాని లాభంలేదు ఆశకు కూడా హద్దనేది వుండాలి నా చేజేతులా నేనే నా ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నాను మృత్యుదేవతను ఆహ్వానించేను తీరా ఆమె సమీపానికి వచ్చి చేతులు చాచిన తరువాత వద్దంటే వెళ్లిపోతుందా? ముచ్చటగావున్న మీ దంపతులను, ముద్దులొలికే యీ బాబునూ చూస్తూ నాకు యింకా కొన్నిరోజులపాటైనా బ్రతకాలనే వుంది కాని ఏం చెప్పగలం? ఆఁ బాబూ! యిటు రామ్మా!" అంటూ బాబును దగ్గరకు పిలిచేడు

బాబు బుగ్గ నిమురుతూ "నీ పేరేమిటి బాబూ?" అని ప్రేమగా అడిగేడు

"నా పేరు బాబు" అన్నాడు.

"ఇంకా బాబుకి పేరు పెట్టలేదండీ వాళ్ల నాన్న కిష్టమైన పేరు పెట్టుకుంటారని వూరుకున్నాను" అన్నది శ్యామల

"బాబు పేరు యీ రోజునుండి అశ్వని" అన్నాడు రవి

అలా అంటుంటే అతని కంఠం కృతజ్ఞతతో, భక్తిశ్రద్ధలతో కంపించింది

అశ్వనికి, శ్యామలకి యిద్దరికీ కళ్లనీళ్లు తిరిగినయ్

"అశ్వని! భలేగావుంది నా పేరు ఈ రోజునుండి నన్ను అందరూ అశ్వనీ అనే పిలవండి" అన్నాడు సంతోషంగా బాబు

"ఎందుకు రవీ బాబుకా పేరు పెట్టేవు? నావంటి నిర్భాగ్యుడవ్వాలనా యేమిటి నీ కోరిక?" అన్నాడు అశ్వని

"కాదు బాబు మీ అంత గొప్ప రచయిత అవాలని" అన్నది శ్యామల

"మీ అంత మంచి మనిషిగా తయారవాలని" అన్నాడు రవి

"చాలు రవీ చాలు ఈ ఆఖరి క్షణాలలో నాకూ యీమాత్రం తృప్తి చాలు" అన్నాడు అశ్వని

మర్నాడు సాయం సంధ్యవేళ అశ్వని ప్రాణాలు అనంత వాయువులలో లీనమైపోయినయ్

రవికి సినిమా వ్యాపకం ఉండటంవల్ల మద్రాసులోనే స్థిరపడటానికి నిశ్చయించుకున్నాడు రాముని, లక్ష్మిని మద్రాసు వచ్చెయ్యమని ఉత్తరాలు వ్రాసేడు రఘుకి కూడా తమ సంగతులను తెలియబరుస్తూ ఉత్తరం వ్రాసేడు

అశ్వని చనిపోయిన వారం రోజుల తరువాత హోటలులోని సామానంతా సర్దుకుని కొత్తగా కొన్న యింట్లోకి వెళ్లబోతుంటే రవికి అశ్వని సూటుకేసు కనపడింది దానిని చూడగానే అశ్వని చెప్పిన మాటలు జ్ఞప్తికి వచ్చి గబగబ తాళం తెరచేడు అందులో ఉన్న ఉత్తరంలో యిలా ఉంది

"రవీ! నేను చనిపోయేక యీ ఉత్తరంతోపాటు ఉన్న వీలూనామాను భద్రపరచుకో ఒకసారి నీ డైరీలు చదివేను నీ భార్య నుండి మాట పట్టింపువల్ల నువ్వు విడిపోయినట్లు గ్రహించేను నేను చనిపోయేలోపల మీ దంపతులు తిరిగి కలుసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాను ఒకవేళ అది సాధ్యం కాకపోతే నా మరణం తరువాతనైనా నా కోరికను నెరవేరుస్తావని భావిస్తాను నువ్వు యిల్లు వదిలే సమయానికి నీ భార్య గర్భవతి అని నీ డైరీల ద్వారా తెలుసుకున్నాను నా పేర ప్రతి నెలా కొంత డబ్బును బ్యాంకులో వేస్తున్నావు కదా ఆ డబ్బు నా వెంట రాదు నాకు నా అన్నవాళ్లు ఎవ్వరూ లేరు అందుకే ఆ డబ్బంతా నీ ప్రథమ సంతానానికి చెందాలని వీలునామాలో వ్రాసేను నువ్వు ఎంతో అభిమానం గల మనిషివి ఇలాటి విషయాలు నీకు నచ్చవని నాకు తెలుసు కాని అంతకంటె ఆ డబ్బును ఎలా సద్వినియోగపరచాలో నాకు తెలియటంలేదు ఆ డబ్బును నువ్వు స్వీకరించి నీ సంతానానికి అందజేసినట్లయితే నా ఆత్మకి శాంతి కలుగుతుంది చివరి దశలో నాకోసం కన్నీరు కార్చి నిస్వార్థంగా నాకు సేవలు చేసిన వ్యక్తికి యీమాత్రం సహాయం చెయ్యటంలో నేనేమీ తెలివి తక్కువగా ప్రవర్తించలేదనుకుంటాను ఇట్లు,

జన్మ జన్మలకీ నీ స్నేహాన్ని కోరే

అశ్వని

రెండు వెచ్చని కన్నీటి బొట్లు ఆ ఉత్తరం మీద పడి అందులోని అక్షరాలను చెరిపివేసినయ్

[ అయిపోయింది ]

## కాన్ఫరెన్సుల తిరునాళ్ల కథలు

(20వ పేజీ తరువాయి)

"డాక్టర్ గాలం ప్రవర్తన విషయం" గుర్తుచేసాడు గోపన్న

"ఒరే అల్లుడూ! ఓమాటంటాను, కోపం తెచ్చుకోమాకు ఇందులో అంతా నీతప్పేరా!" అన్నాడు సిద్దయ్య ఉపోద్ఘాతంగా

"నాతప్పా! ఎల్లా?" అని ఆశ్చర్యంగా అడిగాడు గోపన్న

"నీతప్పే, నీ కాయితాల మీద గాలంపేరు కొట్టేసావంటగా పైగా అవి కాన్ఫరెంచుకి నువ్వే డైరేట్టుగా పంపావంటగా!"

"కాయితమా! ఓ అదా నా పేపర్ మీద గాలంపేరు రాస్తేకదా కొట్టేయడానికి" అన్నాడు నవ్వుతూ గోపన్న

"గోపన్నా! నీ పెళ్లికి మీ నాన్న శుభలేఖ విషయంలో ఏం చేసాడురా?"

"ఏం చేసాడు!"

"మీ పెద్దనాన్న పేరుమీద అచ్చేయించాడు అంతేకాని తన పేరుమీద అచ్చేయించుకోలేదు అవునా?"

"ఆయన నాకు స్వయానా పెద్దనాన్న ఆయన మా కుటుంబానికి పెద్ద దానికి దీనికి సంబంధంలేదు నాకు గాలంగారేమన్నా పెద్దనాన్నవుతారా? ఆయన నా పరిశోధనలో ఏం పాటు పడ్డాడని ఆయన పేరు పెట్టాలి?"

"మీ పెద్దనాన్న నీ పెళ్లికేం పాటు పడ్డాడు? ఏదో పెద్దాయన బతికున్నాడన్న గౌరవం కొద్దీ మీ నాన్న అల్లా అచ్చేయించాడు అవునా?"

"అవును"

"ఆయన మీ శుభం కోరేవాడని ఆయన పేరుండటం మీకు గౌరవం, శుభం అని పేరేసారు అవునా?"

"అవును"

"ఇంకా నీకు దానికీ దీనికి సంబంధం కనబడ్డం లేదా?"

"లేదు"

"నువ్వేం సైంటిఫిక్కోడివి? ఈమాత్రం తెలియనోడివి! ఆయన మీ యింటికి పెద్దయితే ఈయన మీ ఆఫీసుకి పెద్ద ఆయన పేరెడ్తే ఎల్లా శుభం జరుగుతుందో ఈయన పేరెట్టినా అంతే ఈయనకి మాత్రం నిన్నాశీర్వదించాలని వుండదూ! నువ్వవకాశం యివ్వకపోతే ఎట్లా?"

"అదికాదు మామయ్యా!"

"నువ్వూరుకో ఇంకేం జెప్పకు నువ్వు జేసింది తప్పని తప్ప ఆయన పేరెట్టకపోడం నువ్వు చేసిన మొదటి తప్పు ఆయనంతట ఆయనే పెట్టుకునే అవకాశం లేకుండా నువ్వు కాయితాలు డైరేట్టుగా పంపడం రెండో తప్పు ఈ తప్పుల్జేసి పైగా నువ్వాయన్తో పోట్లాడ్తావా? మా గాందీ అంత పెద్దోడెల్లా అయ్యాడో తెల్సా! చేసిన తప్పు లొప్పుకోవడంవల్ల అట్టాంటి గాందీగారి దార్లో నడిచే సిద్దయ్య అల్లుడెదవ పన్జేసాడెంటే నాకెంత నామర్దా కాయితాలు డైరేట్టుగా పంపినోడివి శాంషన్‌కి ఎందుకని నువ్వే అర్జి పెట్టుకోలా? నాకు తెలవక అడుగుతాను" అంటూ సిద్దయ్య గోపన్నని దులిపేసాడు (ఇంకా వుంది)

"గాలంగారు రాస్తే సులభంగా శాంక్షన్ అవుతుందని."

"నీ కవసరం వచ్చినప్పుడాయన్నాయాలి! రాస్తోతే ఆయన వూసే నీ కక్కర్లేదూ!"

"అది ఆయన ఉద్యోగ ధర్మం."

"పోరా సన్నాసి! ఇట్లాగే మాట్లాడుం టావు. ఆయనకి మండింది. నే నెళ్ళి ఆయనతో సద్దిచెప్పాను ఇల్లా సాగైపోతానని తెలిస్తే అసలికా పంపకపోదాను. నే చెప్తే ఆయనెంత ఇదైపోయారు.


...అసల్నేనెళ్ళక పోదునండి ఆ కాన్ఫరెం సుకు. కాని దానికి కాన్పూరినుంచి సత్యనారాయణ రాజని మావోళ్ళబ్బాయొస్తున్నాడు.

# కాన్ఫరెన్సులు అనబడే తిరునాళ్ళ కథలు

## కవన శర్మ

(గతసంచిక తరువాయి)

వా అమ్మాయి రాజకుమారిని ఆ అబ్బాయి కిద్దారను కుంటున్నాం. ఆ అబ్బాయి ఇప్పటి కెన్నుత్తరాలు రాసిన తీరికలేక మనకేసొచ్చి అమ్మాయిని చూడ్డం పడలేదు అందుకని అమ్మాయిని ఢిల్లీకి దీసుకెళ్ళి చూపిద్దారను



కుంటున్నాం. ఆడోళ్ళిద్దరు వెళ్తే బావుండదు కదా! అందుకని నేను వెళ్తున్నాను. పైగా ఆ కాన్ఫరెంసులో రెండో రోజున నేను కుర్చీలో కూర్చోవాలి అని వాళ్ళు బలవంత పెడ్తున్నారు మీరూ ఆడపిల్ల తండ్రేకదా మీ క్కాబోయే అల్లుడికోసం ఎంతో మంది గాలం వేస్తుంటే మీకెల్లా ఉంటుంది. అంటూ చెప్పుకొచ్చాడు...

అద్సరేగాని గోపన్నా! యూ ఎన్నంటే ఏంట్రా? నేదెన్న ఆ పెన్ను ఎరుగును కాని ఈ యూఎన్న ఎరగను" అంటూ సిద్దయ్య అగాడు.

యూ. ఎన్. అంటే యునైటెడ్ నేషన్స్. అందులో ఉద్యోగంకోసం గాలంగారు గాలం వేస్తున్నారు. ఆ ఉద్యోగం వస్తే ఇన్కమ్ టాక్స్ వాళ్ళ గొడవల్లేకుండా బోల్డు జీతాలు. పిల్లలకి ఫారిన్ చదువులు. చాలా ఏళ్ళున్నాయి ఆ విషయం నీదగ్గరెత్తాడా?" అని అడిగాడు గోపాల్రావ్

"ఏదో మాటవరుస కెత్తాడులే ఢిల్లీలో రాస్సంబందించినోళ్ళెవరో ఉన్నారని వస్తోపని అదీ చూసుకోవాలని అన్నాడు. నీది చిన్న ఒయిస్సన్నాడు. నీకు ముందు ముందు కాన్ఫరెంసుల కెళ్ళడానికి బోలుడు టైముం దన్నాడు తను అయిదేళ్ళలో రిటైరైపోతా నంట. దీపం ఉండగానే ఇల్లు చక్క బెట్టు కోమని నేజెప్పా!"

"రామరాజుగారి కోసం నే కాన్ఫరెన్సు మానేసు కోవాలన్నమాట. నే వెళ్ళకపోతే ఆయనకేం బాధ?"

"నువ్వు మరీ చిన్నంతరం పెద్దంతరం లేకుండా మాట్లాడుతున్నావ్. అట్లా మాట్లాడకు. తప్పు తప్పే! ఆడపిల్ల లున్నోళ్ళ బాధలు నీకు, మీ నాన్నకు దెల్సి చావవ్. రామరాజుగారు జెప్పారు. కాన్ఫ రెంసుకి కాయితా లాసి నోళ్ళకి కాన్ఫరెం నోళ్ళే మూర్రూపాయలిస్తార్ట. నీకయినా నీకీ డబ్బు కష్టమొస్తుంట్రా. మనకి లేదా

ఇంకోళ్లివ్వడానికి ఆయన, రామరాజుగారు నీకు డబ్బిప్పించలేక పోయినా సెలవిప్పించగలనన్నాడు అందుచేత నువ్వు ఢిల్లీ ప్రయాణానికి సిద్ధపడు రిజర్వేషన్ల సంగతి నేజూసుకుంటా నీ యెంట నేనూ అమ్మాయొస్తాం''

''అక్కడ నాకు టైముండదు నేను మీకేం చూపించలేను''

''నాకు ఢిల్లీ కొత్తేంట్రా! నేనమ్మాయికి జూపిస్తాలే కాన్ఫరెంచోళ్లకి వసతి కుత్తరం రాసి పడెయ్యి''.

## రైలు ప్రయాణం

గోపన్న, మణి, సిద్దయ్య ఢిల్లీకి ప్రయాణం కట్టారు సిద్దయ్య, మణికి గోపన్నకు ఒక కూపే రిజర్వ్ చేయించాడు అది ఫిబ్రవరి నెల అందుచేత రైళ్లలో రష్ లేదు రిజర్వేషన్లు మరీ కష్టమవ లేదు తనకి నాలుగు బర్తుల పెట్టెలో ఒక బర్తు రిజర్వ్ చేయించుకున్నాడు కారిడార్ టైప్ ఫస్టు క్లాసవటంతో సిద్దయ్య పెట్టెకి, మణి గోపన్నల పెట్టెకి ఒకటే కారిడార్ ఉంది అల్లా ఉండటం వల్ల పిల్లల్నోకంట కనిపెట్టుండటానికి పెద్దాయనకి వీలుగా ఉంది వాళ్లు చంద్రుడ్ని, చెట్టుమీద పిట్టల్ని చూసే సమయంలో దూరంగా తప్పుకునే వీలుకూడా ఉంది.

రైలు పది నిముషాల్లో బయల్దేరుతుందనగా, రామరాజు గాలం, రాణి గాలం, రాజకుమారి గాలం వచ్చారు గోపాల్రావ్ వాళ్లని చూసి చెయ్యూపాడు గాలం తిరగి చెయ్యూపాడు ''మీరిల్లా చేతులూపుకుంటూపోతే రైలెళ్లిపోతుంది'' అంటూ రాణి కసిరింది దాంతో గాలం స్పృహలోకి వచ్చి, మూడు అరల నిద్ర పెట్టెవైపు దారితీసాడు వాళ్లు అందులో ఎక్కటం చూసి గోపన్న ఆశ్చర్యపోయాడు స్వంత డబ్బులు పెట్టుకుని ప్రయాణం చేస్తున్న తనే ఫస్టు క్లాసులో ప్రయాణం చేస్తుంటే ప్రభుత్వపు డబ్బుతో ప్రయాణం చేసే గాలం మూడో తరగతి ఎక్కటం గోపాల్రావ్‌కి పినాసితనంగా అనిపించింది

గార్డుబాబు జండా ఊపి, ఈల వేసాడు స్టేషన్‌లో గంట కొట్టారు ఇంజన్ కూత వేసింది ఉన్నట్టుండి గోపాల్రావ్ ''మణీ! నువ్వు బర్ట్రాండ్ రసల్ రాసిన ఎ, బి, సి ఆఫ్ రెలెటివిటి చదివావా?'' అని అడిగాడు

''లేదు ఏం?''

''ఇందాక జరిగిన పనులు ఏ క్రమంలో జరిగాయన్నది, మన మధ్య ఉన్న దూరం, రైలు వేగం ప్రయాణం చేసే డైరక్షన్ బట్టి మనం నిర్ణయం చేస్తాం అవి ఇద్దరికి చెరో క్రమంలోను జరిగినట్టు అనిపించే అవకాశం ఉంది''

''లేదు''

''ఎల్లా?''

''మనిద్దరం ఒకళ్లనొకళ్లం అనుకుని కూర్చున్నాం కదా?'' అంది మణి అందులో తిరుగులేని లాజిక్ ఉంది గోపన్న ఏమనలేకపోయాడు

''అమ్మాయి రెండు చేగోడీలు పెట్టు'' అంటూ సిద్దయ్య పెట్టెలోకి వచ్చాడు టి టి ఇ ఇంకా చార్టు సరిజూసుకోలేదు అందుకని తలుపులు తెరిచేపెట్టారు

''రాజుగారమ్మాయి బంగారబ్బొమ్మలా ఉంది'' అన్నాడు సిద్దయ్య చేగోడీలు నములుతూ అందం ఎక్కడున్నా సిద్దయ్య పొల్చుకుంటాడు

గోపన్న ఆలోచించాడు. ఉంది అంటే మణి క్కోపం వస్తుంది లేదు అంటే అబద్ధం చెప్పినట్టవుతుంది అందుకని ''అద్సరేకాని మావయ్యా! అదేమిటాయన గాంధీగారి పెట్టెక్కాడు'' అంటూ మాట తప్పించాడు

''గాంధీగారి శిష్యుడు గాబోలు'' అందులో వింతేం ఉందన్న ధోరణిలో

''గాంధీగారి శిష్యుడు ఫస్ట్‌క్లాస్ ఖర్చులు గవర్నమెంటు నుంచి రాబట్టున్నాడు.''

''అందులో తప్పేముంది దానికి ఆయన అర్హుడు''

''అందులో ఆదా చెయ్యటం తప్పుకాదా?''

'ఆదా చెయ్యటం లేదుకదా! ఒక ఫస్టుక్లాసు టికెట్టెడ్తేనేగాని మూడు థర్డు క్లాసు టిక్కెట్లు రావు''

''ప్రభుత్వం తనకోసం ఇచ్చిన డబ్బు కుటుంబం మీద ఖర్చు పెట్టడం తప్పు''

''అయితే నువ్వు నీ జీతం మణి మీద కర్చు చెయ్యటం తప్పు పెళ్లాం పిల్లల మీద కర్చు చెయ్యటానికేకదా గవర్మెంటు మీలాంటోళ్లకి డబ్బిచ్చేది అయినా నువ్వేకదా చెప్పావ్ మీ అమెరికాలో పెళ్లాన్ని పిలవకుండా మొగడ్నెక్కడకి పిలవరని అంటే అర్థం ఏంటి? అందాక ఎందుకు అర్ధాంగి, ఆత్మజ అంటే అరం ఏంటి?''

గోపన్న జవాబు చెప్పలేదు రైలు చెట్టూ చామలు దాటి రాళ్ల భూమిలోంచి పరుగెడుతోంది.

పుచ్చపువ్వులాంటి వెన్నెల జీరోవాట్ బల్బ్ కాంతిలాగా మెత్తగా అందంగా ఉంది టి టి. ఇ వచ్చెళ్లాడు. మణి ఆవలించింది సిగ్గులందుకుని సిద్దయ్య లేచాడు తలుపు గట్టిగా వేసొచ్చి అంతకన్నా గట్టిగా ''గోపీ'' అంటూ మొగుడిని వాటేసుకుంది మణి

* * *

తెల్లారింది ఏదో పెద్ద ఊరొచ్చింది. సిద్దయ్య లేచి కాఫీ తాగటానికి హడావిడి పడటం మొదలు పెట్టాడు అయినవాడిని కానివాడిని ''కాఫీ హై?'' అని అడిగాడు వాళ్లు ''నై'' అన్నారు సిద్దయ్య రైల్దిగి కాఫీ విషయం కనుక్కోడానికి వెళ్లాడు సిద్ధయ్యకు హిందీ రాదు ఇంతలో స్టేషన్ కటకటాలవతలి నుంచి ''బడ్డాగాడు ఢిల్లీ పోతున్నాడు.'' అని ఒకడన్నాడు

''ఈ అన్యాయాల్ని అరికట్టాలి'' అన్నాడు మరొకడు

తెలుగు వినగానే సిద్దయ్య మొహం కళకళలాడింది వాళ్లదగ్గరకి వెళ్లి ''బాబ్బాబు ఇక్కడెక్కడైనా కాఫీనీళ్లు దొరుకుతాయా?'' అని అడిగాడు.

''మా గొడవల్లో పడి మే మేడుస్తూ ఉంటే మధ్యలో కాఫీ అంటూ ఊదరగొడ్తావేమిటయ్యా?'' అని వాళ్లు జంటగా విసుక్కున్నారు

''మీ గొడవలా? అవేంటి?'' అని సిద్దయ్య కుతూహలంగా అడిగాడు

''మీ రార్చేవారా? తీర్చేవారా?''

''అవేవి చెయ్యలేకపోవచ్చు కాని కతలాసే వోడోడు మా ఊరోడే ఉన్నాడు ఆడ్తో చెప్పి మీ గోడు నలుగురికి వినపడేలా చేస్తా. మీ విరో


# ఆంధ్రసచిత్రవారపత్రిక

ఉగాది [18–4–'75] సంచిక

★ కొత్త సీరియల్ 'శమంత–హేమంత' ప్రారంభం!

ఆత్మాభిమానం, విద్యాధనం వున్న 'శమంత' లాంటి అమ్మాయి కూడా సమాజం 'కాకిపోట్ల'కు తట్టుకోలేకపోయింది. హేమంత లాంటి ముగ్ధకి శమంత కథ తెలిస్తేనే కదా.. బ్రతుకుని ప్రేమించమన్న సందేశం యివ్వగలదు?! డాక్టర్–ఆదిత్య లాంటి సున్నిత మనస్కుని ఆవేదన కొక పర్యవసానం ఎలా వస్తుందో... పై వారమే ప్రారంభం కానున్న 'శమంత – హేమంత' సీరియల్ రచన ఉత్కంఠా భరితంగా చెప్పుకుపోతుంది .

★ వాణిశ్రీ, శోభన్‌బాబు, రాజబాబు మొదలగు బ్యాలట్ విజేతలతో ప్రత్యేకంగా ముచ్చట్లు.

★ అంకెల తమాషా : 'గళ్ల పడికట్టు'

★ 'దాశరథి' ఉగాది కవిత

★ పండక్కి రెండు కొత్త వంటలు. ఇంకా ప్రత్యేక కార్టూన్లు

మామూలు శీర్షికలన్నీ వుంటాయి. మీ 'కాపీ' ముందుగానే ఏజెంట్‌తో చెప్పి వుంచుకోండి.

సం.

దుర్ని ఏకిం చేస్తూ పార్లమెంటులో ప్రశ్నలడిగిస్తా" అంటూ సిద్దయ్యా తన శక్తి సామర్ధ్యాల గురించి పలుకుబడి గురించి చెప్పాడు

ఒకడు మరొకడు మొహా మొహల్జాసుకున్నారు సిద్దయ్య చెరో చెవిలో చెరో సగం కధ చెప్పారు ఇంతలో సిగ్నలిచ్చి గంట కొట్టారు సిద్దయ్య కాఫీ మాట మర్చిపోయి పరిగెత్తుకుంటూ వచ్చి రైలెక్కాడు రైలు బయల్దేరబోతోంది సిద్దయ్య కిందాక ఒకడు చూపించిన బడ్డా అతని లడ్డూ లాంటి భార్య తన పెట్టెలో కనిపించారు మరొకడు చూపించిన పెద్దమనిషి కిటికి దగ్గర నిలబడి "నే రేప్పొద్దున్న బయల్దేరి రానా ?" అని రైల్లోని లావుపాటి పెద్దమనిషిని అడుగుతున్నాడు

"వద్దమ్మా గవర్నమెంటసలే ఖర్చుల్లో ఉంది ఈ యేడు మనం కొంచెం పొదుపుగా ఉండాలి" అన్నాడు లోపలివాడు ఇవి వాళ్లిద్దరు ఇంగ్లీషులో మాట్లాడుకోటంచేత సిద్దయ్యకి చూచాయగా అర్ధమయ్యాయి

అప్పుడే దంపతుల పెట్టిలో నిద్రలేచిన గోపన్న కిటికీలు తెరిచాడు అతనికి పక్క కిటికి దగ్గర ప్లాట్‌ఫామ్ మీద నిలబడ్డ పెద్దమనిషి "నేను వస్తాను" అంటూ తల్లివెంటపడే చిన్నపిల్లాడిలాగా రైలువెంట పడటం కనిపించింది

"వద్దమ్మా! నీకు ఢిల్లీ నుంచి మంచి పేరు తెస్తాను" అంటూ లోపలున్న భారీ మనిషి తల్లి పిల్లాడిని బుజ్జగించినట్టు బుజ్జగించటం వినిపించింది ఆ మనిషి భారీగా ఉంటాడన్న విషయం గోపన్నకి కొంత ఆలస్యంగా తెలిసింది

రైలు వేగం అందుకుంది సిద్దయ్య "హియర్. కాఫీ వేర్ గెటింగ్ ?" అంటూ ఆ దంపతుల్ని ప్రశ్నించాడు అందులో ఆడ శాల్తి బడబడా ఏదో చెప్పింది సిద్దయ్యకి అర్ధం కాలేదు. బహుశ ఆవిడ హిందీలో జవాబు చెప్పంటుంది అనుకున్నాడు ఇంతలో గోపన్న బాత్‌రూమ్ నుంచి వస్తూ కనిపించాడు

"గోపన్నా" అంటూ సిద్దయ్య పిల్చాడు అల్లుడిని దంపతులకి పరిచయం చెయ్యబోయి చేత కాక ఊరుకున్నాడు.

గోపన్న "అయామ్ డాక్టర్ గోపాల్రావ్ ఆఫ్..." అంటూ పరిచయం చేసుకున్నాడు.

"అయామ్ డాకటర్ మూర్తేశ్వర్" అంటూ లావాటతను చెయ్యి చెయ్యి జాచాడు

"మీ గురించి విన్నాను మీ తండ్రిగారు కేంద్రంలో మంత్రి కదా !"

"అవును" అన్నాడు మూర్తేశ్వర్ వినయంగా "ఈవిడ మా ఆవిడ" అంటూ భార్యను పరిచయం



చేసాడు "పేకాడ్దామా . నేను అమెరికాలో ఉన్నప్పుడు పోకరాడ్డంలో నన్ను మించిన ఇండియన్ ఉండేవాడు కాదు" అంటూ వినయంగా చెప్పుకున్నాడు

"అమెరికాలో కూడా మీ గురించి విన్నాను ఇప్పుడెక్కడికి వెళ్తున్నారు ?"

"ఢిల్లీలో కానఫరెన్స్‌కి మీరో ?"

"నేను అక్కడికే"

"ఈయన ?"

"మా మావయ్య"

సరిగ్గా ఆ సమయంలో సిద్దయ్య "ఒరే గోపన్నా! ఆయన్ని కాఫీ విషయం అడగరా" అంటూ సణగటం మొదలుపెట్టాడు గోపన్న మూర్తేశ్వర్‌ని అడిగాడు వచ్చే స్టేషన్‌లో కాఫీ దొరుకుతుందని, దొరకకపోతే స్టేషన్ మాస్టరు ఇంటికి వెళ్లి చేయించి పట్టుకొస్తాడని అంతవరకు రైలాగుతుందని, ఆ ఊర్నించే తన తండ్రి పార్లమెంటుకి ఎన్నికైనాడని వినయంగా చెప్పుకున్నాడు.

"మీకు చాలా శ్రమిస్తున్నాను."

"శ్రమేంలేదు"

గోపన్న లేచి తన పెట్టెవైపు కదిలాడు

---

## డాక్టర్ సలహాలు —డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

బి ఎస్ ఎన్ ఎమ్ — వైజాగ్

నాకు 3 సం ల నుండి ఆకలి వుండుటలేదు 'రౌండు వర్మ్స్'కి మందు వాడాను నాకు కడుపు నొప్పి గాని, మంటగాని లేవు

★ కడుపు నెప్పిగాని, ఇతర లక్షణాలుగాని లేనప్పుడు "రౌండ్‌వర్మ్స్"కి మందులు వాడవలసిన అవసరమేమున్నది ? ఆకలి లేకపోవటం అనేది ఎన్నో కారణాలవల్ల జరుగవచ్చును మల పరీక్ష చేయించుకొని, దాని ఫలితాన్ని బట్టి, మందులు వాడటం, ఆహార విధానంలో మార్పులు చేయటం — అంటే నిర్ణీత సమయంలో ఆహారం తీసుకోవటం, భోజనం చేసేముందు, చిరు తిళ్లు మానటం, ఎక్కువ కాఫీ, టీ మొదలయినవాటిని తీసుకోకపోవటం మొదలయినవి — చాలా ముఖ్యం

ఇలా చేయక, వివిధ రకాలైన 'టానిక్'లు వాడటంవల్ల ఫలితంలేదు

ఎస్ పి — గుంటూరు

నా వయస్సు 20 సం లు. 2 నెలల క్రిందట జలుబుచేసి తగ్గిపోయినది కాని అప్పటినుండి జలుబు చేసినట్లే వుంటుంది తుమ్ములు కూడా ఎక్కువగా వస్తూవుంటాయి తుమ్ములు వచ్చినప్పుడల్లా 5, 6 తుమ్ములు వస్తాయి నేనేమి మందులు వాడలేదు.

★ తుమ్ములు తరచూ వస్తున్నప్పుడు 'అలర్జీ' అనే దానివలననే అని నిర్ధారణగా చెప్పవచ్చును 'అవిల్' మాత్రలు, రోజుకి ఒక మాత్ర వంతున వరుసగా 5 రోజులు, దానితో బాటుగా విటమిన్ 'సి' — 500 మి గ్రా మాత్రలు రోజుకి ఒకటి వంతున, దాదాపు నెలరోజులపాటు వాడవలసి వుంటుంది. 'రెడాక్సాన్' 'సిట్రవైట్', 'సెలిన్' మొదలయినవి "విటమిన్ – సి" — ని కలిగి వుంటాయి

ఎల్ జి - తాటిపాక

మా నాన్నగారికి గృహ సంబంధమయిన వ్యవహారాలవల్ల మనస్సు పాడయి పోయింది ఇప్పుడు కొద్దిగా అతిగా మాట్లాడుతున్నారు దానిని ఆదిలోనే అంతం చేయుటకు ఎలాంటి ట్రీట్‌మెంట్ చేయించాలో తెలియపరచండి

★ కొన్ని, బాధ కలిగించే విషయాలు, ఒకదానివెంట ఒకటి, మనిషి మీద, విపరీతమయిన పరిమాణాన్ని కలుగచేస్తాయి ఎంతో గుండె నిబ్బరంగా ఉంటే తప్ప, ఇవి మనిషికి విపరీతమయిన మానసిక ఆందోళన కలుగజేస్తాయి

దీనిని నివారించటానికి, ఆ మనిషికి చోటుమార్పు చాలా అవసరం "సైకియాట్రిస్ట్" ల సలహామీద, తగిన మందులు వాడితే తప్పకుండా నయమవుతుంది కానీ, తిరిగి, అవే పరిస్థితులు అతనిమీద పనిచేయకుండా చూడటం ముఖ్యం.

కె ఎస్ — విడవలూరు

నా వయస్సు 23 సం లు నాకు క్రింద పలువరసలో అదనంగా ఇంకొక వరుస ఏర్పడింది. ఇలా 7 సం లుగా వున్నది. ఇద్దరు వైద్యులను (దంత) సంప్రదించగా, యిద్దరు రెండు విధాలుగా చెప్పారు...

★ దంత శాస్త్రంలో నిపుణులైన వైద్యుల సలహాను మించి నేను చెప్పగలిగింది ఏమీ లేదు.

మీకు బాగా నమ్మకము వున్నవారి దగ్గర చూపించి వారు చెప్పినట్లు వైద్యం — పళ్లు పీకించటం — క్లిప్పు వాడటం — చేయించుకోండి.

కె కె—వాల్తేరు

నాకు నత్తివున్నది ఎన్నో మందులు వాడినాను ఫలితము లేకపోయింది ఏదైనా మార్గము వ్రాయండి

★ 'నత్తి' ఉన్నవారికి — 'స్పీచ్ థెరపిస్టుల' ద్వారా చక్కని ఫలితాలు లభిస్తాయి ఈ స్పీచ్ థెరపిస్టులు సాధారణంగా న్యూరాలజీ డిపార్టుమెంట్లలో పనిచేస్తారు (జనరల్ హాస్పిటల్స్‌లో) వీరి సహాయంవల్ల క్రమ క్రమంగా మామూలుగా మాట్లాడగలిగే శక్తి ఏర్పడుతుంది

మందులుమాత్రం వాడటంవల్ల పెద్దగా ఫలితం ఉండదు

ఆర్ ఎస్ — రామగుండం

నాకు ఋతుక్రమం సరిగా రావటం లేదు. ఇక్కడ ప్రక్కన వున్నవారు చెప్పగా కొన్ని మందులు వాడాను కాని ఫలితంలేదు దీనికి యేదైనా మందు చెప్పండి.

★ ఋతుక్రమం సరిగా రానప్పుడు లేడీ డాక్టర్ల వద్ద తగిన పరీక్షలు చేయించుకొని, మందులు వాడితే మంచిదిగాని, ప్రక్కన వున్నవారు చెప్పినది విని మందులు వాడితే ఇలాగే జరుగుతుంది వారికి వున్న రోగానికి వైద్యులు మందులు వాడివుంటారు కాని అన్నిరోగాలు అందరికీ వుండవుగా! మీరు దగ్గరలో వున్న వైద్యులకు చూపించుకొని మందులు వాడాలి 'అనీమియా' వుండటంవల్ల కొందరికి ఋతుక్రమంసరిగా రాకపోవచ్చును ●

సిద్దయ్య వెనకాతలే బయల్దేరాడు. మాటల్లో గోపన్న "ఆయన చాలా మంచివాడులా ఉన్నాడు" అన్నాడు

"ఇతడి కత తెలిస్తే అల్లా అనవ్"

"నీకు తెలుసా ?"

"తెలుసు"

"అయితే చెప్పు."

"తెల్లారిందీ కథలకి" అంటూ మణి విసుక్కుంది

"నీకు బోరుకొడుతుందనే ఢిల్లీ రావద్దన్నాను పత్రికలలో ఇల్లాంటి కథలొస్తే పేజీల్తిప్పేస్తావు కదా! అల్లాగే మావయ్య కథ మొదలుపెట్టగానే పై బర్తెక్కి నిద్రపో" అని తెలుగులో అని ఆపైన ఇంగ్లీషులో "పాపం అసలే రాత్రంతా నిద్దరలేదు" అన్నాడు అమెరికన్ యాసతో మణి బుగ్గలు ఎరుపెక్కగా మణి పై బర్తెక్కింది

'చెప్పు మావయ్యా!' అన్నాడు గోపన్న సిద్దయ్య మణి కేసి క్షమించమన్నట్టుగా చూసి కథందుకున్నాడు

## తక్కువ పేర్లూ ఎక్కువ సుఖం కథ

ఇందా కెళ్లిపోయిందే ఆ ఊళ్లో ఓ గవర్మెంటు లాబెట్రీ ఉంది అందులో వెత్రి వెంగన్నరావు బి సైంటిస్టుగా ఉన్నాడు అతనెక్కడుంటే అక్కడి వాళ్లతన్ని వెటికుట్టె కింద కట్టి మోసం చేస్తూ ఉంటారు అదే లాబెట్రీలో ప వి రావు అని మరో తెలుగోడున్నాడు అందుకని స్నేహితులతన్ని పండిత వీరభద్రరావు అంటారు కాని అతనికి ప్రెపంచ గ్నానం నాకున్నదాంట్లో వెయ్యోవంతు లేదు అందుకని అతని పిచ్చి వీరబద్రరావు అనికూడా అంటారు స్నేహితులు ఇతడు సైంటిస్టు ఎ. మనం ఏదైనా గొప్పగా ఉందని చెప్పడానికి ఎ క్లాసని, రెండో రకాన్ని బి క్లాసని అంటామా అదేంటో గోపన్నా ఈ సైంటిసెక్కోళ్లన్ని తల్లకిందులే! అంటూ కథాపాడు సిద్దయ్య

"అదికాదు మావయ్యా! పైకి పోయినకొద్దీ సామర్ధ్యం క్షీణిస్తుందని ఒక సూత్రం ఉంది అంటే సమర్దులు అన్నిచోట్లా కింది తరగతుల్లోనే ఉంటారన్నమాట సైంటిస్టులలోను అంతే! అందుకని వాళ్లని ఎ సైంటిస్టులు అంటారు ఉద్యోగంలో పైకి పోయినకొద్దీ సైంటిస్టుల సామర్ధ్యం తగ్గుతుంది అందుకని వాళ్లకి డి, ఇ, ఎఫ్ అంటూ నామకరణం చేసారు" అంటూ సిద్దయ్యకి గోపన్న వివరించారు సిద్దయ్యకి అర్ధం కాలేదు కాని అర్ధమైనట్టు పోజు పెట్టి కథందుకున్నాడు.

ఇంతకు గవర్మెంటోళ్లు ఓ రోజున మీ లాబెట్రీలో ఇదిగో ఈ విషయం మీద పరిశోధనలు చెయ్యండంటూ ఉత్తరం రాసారు దానికి జవాబుగా ఈ మూడేశ్వర్ "దానికి మాకు ఏ సంబంధం లేదు అది మరో లాబెట్రీ చెయ్యాల్సిన పని" అంటూ జవాబు రాసాడు అయితే ఇందిరాగాంధి పవర్‌లో కొచ్చాక అందరి తిక్క కుదురుస్తోంది అందుకని పైనుంచి వాళ్ల బాబు కల్పించుకోబోయినా వీలవ లేదు కాయితం "ఇది మీదే!" అంటూ తిరిగొచ్చింది

అప్పుడు మూడేశ్వర్ "నేను పాలనకి సంబంధించినోడిని పరిశోదనకి సంబంధించినోడిని కాను. నువు జూస్కో" అంటూ తనకింద ఉన్న ఒక సి సైంటిస్టుకిచ్చాడు ఆడ్నాదికాదు బొమ్మన్నాడు. మరోడి కిచ్చాడు ఆడూ ఇదే దోరణి "వంట లేసుకోండి" అన్నాడు ఆళ్లొప్పుకోలా మూడేశ్వర్ గ్గోపం వచ్చింది "కోడి-కొంగ" ఆడి తేల్చాడు దానికీ వాళ్లొప్పుకోలా చివర్సారిగా చీట్లేసాడు అందులో బెనర్జి పేరుంది

ఆ మర్నాడెదా ప్రకారం లాబెట్రీ కాలస్యంగా వచ్చిన బెనర్జి బల్లకి తల ఆన్చి నిద్దర మొదలు పెట్టాడు అయితే రోజూలా నిద్దర పట్టలా కణతల్నొక్కుకున్నాడు అయినా పట్టలా

ఆ సమయంలో ఏదో అడగటానికి వి వి రావ్ ఆ గదిలో కొచ్చాడు మామూలుగా అయితే బెనర్జి తన నిద్దరతగాడు పాడ్చేసినందుకుగాను అగ్గి బుగ్గవును కాని ఆ రోజు అతనికి వి వి రావ్ మీద, అభిమానం పొంగుకొచ్చింది. "చూడ్రావూ! నాకు నీమీద బోలుడు నమ్మకం ఉంది ఒకే లాబెట్రీలో పన్జేస్తున్న మనం అన్నదమ్ముల్లాంటోళ్లం ఈ కాయితం గవర్మెంట్నుంచి నా జేతి కొచ్చింది అందులో ఉన్న విషయం నా కంతుపట్టినా దాన్నంతు తేల్చటం నాకు రాదు వచ్చేమోగాని సి సైంటిస్టుగా మారినప్పటినుంచి ఏదీ గ్నాపకం ఉండి చావడం లేదు ఈ కాయితంలో ఉన్న విషయం గురించి నా దగ్గర రెండు పుస్తకాలున్నాయి ఇవి రష్యా వెళ్లినప్పడ్దెచ్చా అవోసారి చదువు" అంటూ ఆ కాయితాన్ని ఓ రెండు పుస్తకాల్ని వి వి రావుకి అంటగట్టాడు వి. వి రావ్ అవి పుచ్చుకుని బయట కెళ్లాడో లేదో బెనర్జికి ఆవలింత వచ్చింది కళ్లు మూసుకుపోయాయి

వి వి రావు చచ్చీ చెడీ రాత్రింబగళ్లు ఆ పుస్తకాలు చదివి, అవి చెత్తని తేల్చుకుని, సరైన పుస్తకాలు లైబ్రెరీలో వెతికి పట్టుకుని, ఆ విషయం గురించి చదివి జీర్ణించుకుని పరిశోధన మొదలెట్టాడు అది పెద్ద సముద్రంలా కనిపించింది అప్పుడతను బెనర్జి దగ్గర కెళ్లి "మీకు రెండ్జేతులున్నాయి కదా! అందులో ఒకటి సంతకాలు పెట్టడాని కుంచేసుకుని రెండోదాన్తో నాకు సహాయం చెయ్యండి" అంటూ కోరాడు

"నాక్కీరుబడి లేదు ఆ పి వి రావు అదే కొత్తగా చేరినతను, ఏ గోరునీ బెరగనీయకుండా మొదట్లోనే గిల్లేస్తున్నాడు అతగాడికి పన్లేదుట అతన్నడుగు ముఖ్యమైన విషయాల్లో దప్ప, ఇటువంటి చిన్న చిన్న విషయాలకు నా దగ్గరకొచ్చి నన్ను డిస్టర్బ్ చెయ్యకు" అంటూ వి వి రావును పంపించేసి, నిద్రలో పడ్డాడు

వి వి రావు, పి వి. రావుని సహాయం కోరాడు. పి వి రావు ఎగిరి గంతేసాడు కొద్ది రోజుల్లోనే, పి వి రావు గోళ్లు మూడ ముచ్చటగా పెరిగాయి ఎట్టాగైతేనేం ప్రాజెక్టు పూర్తయింది రిపోర్టు రాసారు అది గవర్మెంటు కెళ్లింది. అంతవరకు సమస్యేం రాలేదు

ఆ రిపోర్టుని కాన్ఫరెంచులో చదువుతామని దానికి అనుమతి కావాలని వి వి రావు మూడేశ్వర్ ద్వారా అర్జీ పెట్టుకున్నాడు గవర్మెంట్సరేనంది. అక్కడే సమస్య వచ్చింది.

వి వి రావు ఆ రిపోర్టును పేపరు రూపంలో రాసి తన పేరు ముందు, పి వి రావు పేరు తరువాత పెట్టి బెనర్జి చేతికిచ్చి కాన్ఫరెంచుకి పంపమన్నాడు అద్జూసి బెనర్జి "ఇదేం బాగాలేదు" అని, వి వి రావు పేరుకు ముందు తన పేరు కలిపి ఇప్పుడు బావుంది అన్నాడు వి వి రావు ఏమీ అనలేక ఊరుకున్నాడు.

"బెనర్జి, వి వి రావ్ మరియు పి వి రావు చఛ ఇద్వాలా పాడుగ్గా ఉంది బీహార్‌లో మంత్రి వర్గంలా ఉంది" అనుకున్నాడు బెనర్జి, వి వి రావు వెళ్లిపోయిన కొంతసేపటికి. అందుకని తోక కత్తిరించి బెనర్జి మరియు వి. వి రావ్ అని మార్చాడు "ఇప్పుడు బావుంది" అనుకున్నాడు. ఆ విషయం వి వి. రావ్‌కి కబురెట్టి చెప్పాడు

"పి. వి రావ్ పేరెందుకు తీసేసారు ?" అని అడిగాడు వి వి రావు

"పి వి రావు నీకు సహాయం చేసాడు. అంతే కదా! అట్టా అయితే లాబెట్రీలో ఉన్న టెక్నీషియన్ను, హెల్పర్ను అందరూ నీకు సహాయం చేసారు వాళ్ల పేర్లుకూడా పెట్టాలి"

"అయితే మీ పేరెందుకు?" అని వి వి రావు కోపంగా అడిగాడు

"ఆ ప్రాజెక్టు నీకిచ్చింది నేను నేను మరొకరికిచ్చుంటే, పైగా నీకు పుస్తకాలిచ్చింది నేను" అంటూ ఈ మాత్రం తెలియదా అన్న ధోరణిలో కసిరాడు

[ఇంకా ఉంది]


తెలుగువారి అభిమాన పత్రిక

ఆంధ్రపత్రిక [దినపత్రిక]

హైదరాబాద్ ఎడిషన్

27-3-'75 నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరం

భాగ్యనగరం నుంచి వెలువడుతున్నది!

# కాన్ఫరెన్సులు అనబడే తిరునాళ్ళ కథలు

కవన శర్మ

*(గత సంచిక తరువాయి)*

జరిగిన విషయం వి వి. రావు ద్వారా విన్న పి. వి. రావు "పోన్లెండి గురూగారు. ఏదో అనుబవం" అన్నాడు

అక్కడ్తో కతవలా!

బెనర్జి ఆ కాయితాల్పుచ్చుకుని మూడేశ్వర్ దగ్గరకెళ్లాడు అవి జూస్తూనే

"మన మేదో పేపర్రాసినట్టున్నామే!" అన్నాడా పెద్దమనిషి బెనర్జి మాట్లాడలేదు. సాంతంచూసి ఆ పెద్దమనిషి.

"నా పేరెందుకెట్టలా?" అని వినయం గాను, వికృచ్చిగాను అడిగాడు.

"మీకు పాలనలోనేగాని పరిశోధనలో ఏంటి సంబంధం లేదన్నారు గదా!" అంటూ బెనర్జి చురకంటించాడు

మూడేశ్వర్ పగలబడి నవ్వాడు బెనర్జి వీపుమీద రెండు చరుపులు చనువుగా చరిచాడు చరిచాక మళ్లీ నవ్వాడు "పాలనంటే అందరికి పన్ను పంచిపెట్టడం, ఫలితాన్ని అందరో్తపాటు పంచుకోడం, అయినా ఈ లాబెట్రీనుంచి ఏ కాయితం నా పేర్లేకుండా బయటకి పోదుకదా! మరి ఈ పేపరు మాత్రం ఎట్టా పోతుంది?" ఈ మాత్రం తెలియకపోతే నువ్వు డి సైంటిస్టుని ఎట్టా లవుతావ్?" అని మందలించాడు

ఆ పైన తనే చనువుగా మూడేశ్వర్ బెనర్జి మరియు వి వి రావ్‌గా దిద్దాడు. దిద్ది ఓ క్షణం ఆగాడు "ఈ అయిదు కాయితాల పరిశోదనకి మూడు పేర్లెంటోగా లేదూ! మనిద్దరి పేర్లూ ఉంటే చాల్దూ!" అంటూ వి వి. రావ్ పేరు దీసిపారేసాడు. "అసలు పన్జేసిందతడు" అన్నాడు బెనర్జి బాదగా

"పన్జేస్తే ప్రమోషన్‌కి రికమెండ్ చేద్దాం నువ్వు డి సైంటిస్టయినప్పుడతను సి అవుతాడు అంతేగాని ఈ పేపర్మీద అతని పేరు పెట్టటం ఎందుకు?" పైగా ఈ కాన్ఫరెంచుకి పెద్ద పెద్దోళ్లంతా వస్తారు అక్కడికి మనలాంటి పెద్దోళ్లెళ్తేనే గౌరవంగా ఉంటుంది అయినా ముగ్గురి పేర్లుంటే ఇందులో ఎవరెవరు ఢిల్లీ వెళ్ళాలన్న ప్రెశ్న వస్తుంది గవర్మెంటు కర్చులో ఉంది పొదుపు చెయ్యమంటోంది. ఇద్దరైతే ఏదో తంటాల్పడచ్చు, ముగ్గురైతే మంద మంద కాన్ఫరెంచు కెళ్లడానికి చేటు ఈ వెత్రినాగమ్మ అక్కడకి వచ్చినాఏం మాట్లాడగల్డు?" అంటూ మూడేశ్వర్ బెనర్జికి గ్నానబోద చేసాడు

అయితే నిజంగా అస్సల్విషయం తెల్సిన కుర్రాళ్లకి చాకచక్యంగా కప్పదాట్లువేస్తూ జవాబులు చెప్పాల్సిన అవసరంలేదని, కాన్ఫరెంచులో సరియైన జవాబులు చెప్తే తప్పించుకోవాల్సిన ప్రసక్తే లేదని ఈ పెద్దాళ్లు సరియైన జవాబు తెలియక ఏదో ఒకటి చెప్పి తప్పించుకుని, ఆ చాకచక్యమే ముఖ్యం అనుకుంటార్ట ఏదైతేనేం ఈ ఉపన్యాసం మూలంగా బెనర్జి మూడేశ్వర్‌తో లాలూచీ పడ్డాడు.

(36 వ పేజీ చూడండి)



> మీరు 'గళ్ళు' ఎన్నయినా సరే సులువుగా ఎన్ని రకాలుగా వీలైతే అన్ని రకాలుగా వేయటంలో కొన్ని కిటుకులున్నాయి.

# అంకెల తమాషా!

[సి. వి. సూర్యనారాయణమూర్తి]

**అం**కెలతో మనం అనేక తమాషా సమస్యలు సృష్టించవచ్చు. వాటిని పరిష్కరించడం ఆ రకమైన అభిరుచిగల వారికి, ముఖ్యంగా విద్యార్థులకు ఆసక్తిదాయకంగా వుంటుంది. ఒక చదరంలోని గళ్లలో, ఒకే వరుసలోని అంకెలతో నిలువుగా, అడ్డంగా, ఐమూలగా, ఎటు కూడినా ఒకే మొత్తం వచ్చేలాగ పూర్తిచేయడం అటువంటి వాటిలో ఒకటి. అటువంటి ప్రయత్నంలోనే వాటిని పూర్తిచేయడానికి కొన్ని సులభ మార్గాలు కనుగొనడం జరిగింది. ఈ క్రింద వివరించిన పద్ధతులతో ఏ అంకెలనైనా (ఒకే వరుసలోనివి) ఆ రకంగా వుపయోగించవచ్చును. అటువంటి ప్రయత్నం మీరెప్పుడైనా జేసివుంటే ఈ పద్ధతిలో ఏదైనా సులువుందేమో చూడండి.

## సమస్య ఏమిటి?

మామూలుగా ఈ రకం సమస్యలు యెలా వుంటాయో రెండు ఉదాహరణల రూపంలో ఇచ్చి, వాటిని పూరించే పద్ధతులు వివరిస్తాను.

ఉదాహరణ : 1 నుండి 9 వరకు గల అంకెలతో, ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి, ఎటు కూడినా (నిలువుగా, అడ్డంగా, ఐమూలగా) మొత్తం 15 వచ్చేటట్లు ప్రక్క గళ్లలో పూర్తిజేయండి. (తొమ్మిది గళ్ళు)

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

లేక 1 నుండి 16 వరకు గల అంకెలతో, ఒకసారి ఉపయోగించిన అంకె మరల ఉపయోగించకుండా, అడ్డంగా, నిలువుగా, ఐమూలగా, ఎటు కూడినా మొత్తం 34 వచ్చేటట్లు ప్రక్క గళ్లలో పూర్తి వేయండి (పదహారు గళ్ళు.)

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

(ఎటు కూడినా రావలసిన మొత్తం ఆ గళ్లలో ఉపయోగించే అంకెలనుబట్టి మారుతుంది.)

__పూర్తిచేయడం ఎలా? :__ పై రెండు ఉదాహరణలలోని అంకెలతో గళ్లను పూర్తిచేసే విధానాలను వివరిస్తాను.

### 1) మూడు వరుసల అంకెలు :

యిచ్చిన అంకెలను మామూలు వరుసక్రమంలో వ్రాసి చూడండి. అయి మూలగాను, అడ్డం, నిలువు మధ్య వరుసలు, కూడితే మనకు కావలసిన మొత్తం 15 వస్తుంది. పోతే చివరి వరుసలు మాత్రం సరిపోవు.

| | | |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 4 | 5 | 6 |
| 7 | 8 | 9 |

ఆ అంకెలలో మధ్యదైన 5 ను మాత్రం దాని స్థానంలో ఉంచండి. ఎటు కూడినా రావలసిన మొత్తం 15 లో 5 తీస్తే మిగిలినది 10. ఆ మొత్తం వచ్చేటట్లుగా మిగిలిన అంకెలను నాలుగు జతలుగా వ్రాయవచ్చు (ప్రక్క చూపినట్లు) వీనిలో 2 జతలు సరిసంఖ్యలవి, మరి రెండు జతలు బేసి సంఖ్యలవి.

5
(1, 9)
(2, 8)
(3, 7)
(4, 6)

యిప్పుడు ఈ క్రింది సూత్రం ప్రకారం అంకెలను గళ్లల్లో వ్రాయండి.

1) మధ్య అంకె 'బేసి' సంఖ్య అయితే సరి సంఖ్యల జతలు అయి మూలల వరుసలలో వ్రాయండి.

| | | |
|---|---|---|
| 2 | | 6 |
| | 5 | |
| 4 | | 8 |

లేదా

మధ్య అంకె 'సరి' సంఖ్య అయితే బేసి సంఖ్యల జతలు అయి మూలల వరుసలలో వ్రాయండి. యిప్పుడు ప్రక్క చూపిన విధంగా గళ్ళు ఉంటాయి. (ఏ అంకె ఎటు వాడాలన్న నిబంధన లేదు.)

మిగిలిన నాలుగు ఖాళీలలోను సరిగా ఆ వరుస మొత్తం 15 వచ్చేందుకు ఏ అంకె కావాలో అవి వేయండి. ఇప్పుడు చూడండి — మనకు కావలసిన పద్ధతిలో గళ్ళు నింపబడతాయి.

| | | |
|---|---|---|
| 2 | 7 | 6 |
| 9 | 5 | 1 |
| 4 | 3 | 8 |

### నాలుగు వరుసల అంకెలు :

నిజానికి యివి పూర్తిచేయడం మొదటివాటికంటె తేలిక. పైన యిచ్చిన ఉదాహరణ సమస్య ప్రకారం 1 నుండి 16 వరకు గల అంకెలతో ఎటు కూడినా 34 రావాలిగదా ! ముందు అన్ని అంకెలనూ వరుసక్రమంలో ప్రక్క చూపిన విధంగా వ్రాయండి. ఉన్నవి వున్నట్లుగా అయిమూల వరుసలలో అంకెలు కూడితే మనకు కావలసిన మొత్తం (34) వస్తుంది. ఆ వరుసలను ఏమీ మార్చకండి. అవికాక మిగిలిన అంకెలను క్రిందివాటిని పైకీ పై వాటిని క్రిందకూ ఒక వైపువి మరొక వైపుకు మార్చండి. (అంటే 14 ను పై వరుసలో 3 వ అంకెగాను 15 ను రెండవ అంకెగాను మార్చండి.) అదేవిధంగా ఎడమవైపు నిలువు వరుసలో మిగిలిపోయిన 5, 9 అంకెలను కుడివైపు నిలువు వరసలో 9, 5 లుగా వ్రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 |

| | | | |
|---|---|---|---|
| | 15 | 14 | |
| 12 | | | 9 |
| 8 | | | 5 |
| | 3 | 2 | |

ఇప్పుడు మొత్తం అంకెలు యిలా వుంటాయి. ఎటు కూడినా యిప్పుడు మనకు కావలసిన మొత్తం వస్తుంది.

| | | | |
|---|---|---|---|
| 1 | 15 | 14 | 4 |
| 12 | 6 | 7 | 9 |
| 8 | 10 | 11 | 5 |
| 13 | 3 | 2 | 16 |

### వీటిని ఎన్నిరకాలుగా ఏర్పాటు చేయవచ్చు?

యీ రకంగా పూర్తిచేసిన గళ్లను ఎటు కూడినా అదే మొత్తం వచ్చేటట్లుగా 8 రకాలుగా ఏర్పాటు చేయవచ్చు. చేసే మార్పుఅంతా అడ్డ వరుసలను నిలువుగాను, నిలువువరుసలను అడ్డంగాను మార్చడమే.

పై లెక్కకు ఆ ఎనిమిది రకాల ఏర్పాట్లూ 40వ పేజీలో యివ్వబడ్డాయి.

[గమనిక : నాలుగు వరుసల అంకెల విషయంలో పైన వివరించినది ఒక పద్ధతి మాత్రమే. యింకా అనేక రకాలుగా అంకెలను మార్చి అదే ఫలితం సాధించవచ్చు. ఒక పద్ధతిలో అమర్చిన తరువాత దానిని పైన చెప్పిన ఎనిమిది రకాలుగా మార్చి వ్రాయవచ్చు.] ●

## కొన్నరెన్నల తిరునాళ్ళు

(18వ పేజీ తరువాయి)

అందుకని ఆ పేపరు వాళ్లిద్దరి పేర్లతో కాన్ఫరెంచుకు వెళ్లింది. బెనర్జి ఆ విషయం వి. వి. రావ్ దగ్గర్దాచాడు. కాన్ఫరెంచుకు మూధేశ్వర్ బయల్దేరిన రోజునే బెనర్జిపాపం బద్దలయింది. మూదేశ్వర్ కాన్ఫరెంచుకెళ్లే పేర్లలో తన్దొక్కడిదే రాసుకుని బెనర్జీ దొదిలేసాడు. బెనర్జి కావిషయం తెలియగానే "ఓర్నక్కా!" అనుకున్నాడు.

"ఇదిగో వి. వి. రావూ! నేన్ని పేరెట్టి పేపరు మూధేశ్వర్ చేతికిచ్చానా, అతనేమో పేపరు మీద తన పేరెట్టుకుని, నీ పేరు తీసేసాడు. ఇవాళే నాకా విషయం తెలిసింది. పైగా తనొక్కడే ఢిల్లీ వెళ్తున్నాడు" అంటూ వి. వి. రావుని వుసిగొల్పాడు.

"నువ్వేసిన పనే ఆయనా చేసాడు" అన్నాడు వి. వి. రావ్.

ఇతన్తో లాబంలేదని గమనించి బెనర్జి "నేనూ వస్తాను" అంటూ మూధేశ్వర్ వెంటపడ్డాడు. అది నువ్వే జూసావ్.

నువ్వు చూడనిది పి. వి. రావ్, వి. వి. రావ్ స్టేషన్ బయట నిలబడి నినాదాల్జేయటం.

...అంటూ సిద్దయ్య కథ ముగించాడు. మణి నిద్దరాపి లేచింది. రైలు పక్క స్టేషన్లో ఆగింది. కాఫీలొచ్చాయి.

### స్వాగత సత్కారాలు

మధ్యాహ్నానికే జేరాల్సిన రైలు, మధ్యదారిలో లోకోమెన్, గార్డులు, స్టేషన్ మాస్టర్లు మెరుపు సమ్మెలు చేయటంవల్ల, సాయంత్రానికి ఢిల్లీ జేరింది. గోపాలావు, మణి, సిద్దయ్య రైల్దిగి సామాన్లు దింపించారు. రామరాజు గాలం, రాణి గాలం, రాజకుమార్తె గాలం వాళ్లకోసం వచ్చిన

చుట్టాలి త్త వెళ్లిపోయారు. ముఢేశ్వర్ కోసం, వాళ్ల నాన్న పోలీసుల్నిచ్చి ఇంపోర్టెడ్ కారు పంపించాడు. అందుకని వాళ్లు వెళ్లిపోయారు. గోపాల్రావు, మణి, సిద్దయ్య మిగిలిపోయారు.

తలకి టర్బను, చొక్కాకి బాడ్జి, మొహానికి గడ్డం పెట్టుకున్న అతను వచ్చి "హావ్ యూ కమ్ ఫర్ ది కనఫరెన్స్" అని అడిగాడు. గోపాల్రావు అవునన్నాడు. "అయితే మీగురించి మా బస్సులు బయట వేచున్నాయి. అవి మీరు పోవాల్సిన చోటుకు తీసుకుపోతాయి." అని చెప్పాడు.

గోపాల్రావు వాళ్లు సామాన్లతో అక్కడకు చేరుకున్నారు. అక్కడ నిలబడ్డ బాడ్జీవాళ్లు "ఎక్కడికి వెళ్లాలి మీరు" అని అడిగారు.

"మాకెక్కడ ఎకామొడేషన్ యిచ్చారో తెలియదు" అన్నాడు గోపాల్రావ్.

వాళ్లు దూరంగా కూర్చున్న ఎత్తుమడి పంజాబి డ్రెస్సమ్మాయిని చూపించి "అక్కడికి వెళ్లి అడగండి" అన్నారు. సిద్దయ్య హుటాహుటి అక్కడకు చేరుకుని ఏమడగాలో తెలియక వెనక్కు వచ్చాడు. అప్పుడు గోపాల్రావు వెళ్లాడా అమ్మాయి దగ్గరకి. ఆ అమ్మాయి ముందర "ఆర్" అక్షరంలో వెదికి లేదని తేల్చుకుని "జి" లో వెతికింది. వెతికి పట్టుకుంది. గోపాల్రావు వాళ్లకి అడవిలో కట్టిన కొత్త హాస్టల్లో చోటిచ్చారు.

గోపాల్రావు ఓ బస్సుదగ్గర కెళ్లి "కొత్త హాస్టలుకి వెళ్తుందా?" అని అడిగాడు. అక్కడ బాడ్జీ పెట్టుకున్న అబ్బాయి—

"వెళ్లదు" అన్నాడు.

"ఏది వెళ్తుంది?"

"క్షమించాలి. తెలియదు."

"ఎవరికి తెలుస్తుంది?"

"అదీ తెలియదు.ఇది ఢిల్లీ. ఇక్కడ ఎవడిగోడవ వాడిదే. మరొకడి పని గురించి ఎవరికీ తెలియదు."

గోపాల్రావు అన్ని బస్సుల్దగ్గరా అడుగుతూ పోతుంటే తొమ్మిదో బస్సువాడు "యిది వెళ్తుంది. మీరు నేరుగా యిక్కడికి రాకుండా చాలా ఆలస్యం చేసారు." అన్నాడు. గోపాల్రావు జవాబు చెప్పకుండా అందులో సామాన్ని, మణిని, సిద్దయ్యని ఎక్కించాడు. మరో రైల్ని కూడా చూసుకుని బస్సు బయల్దేరింది.

బస్సు వెళ్లి వెళ్లి అడవిలాగా అందంగావున్న చోట ఆగింది. అక్కడ గోపాల్రావు, అతగాడి భార్య, మావగారు దిగబడ్డారు. బస్సు వెళ్లిపోయింది. అప్పుడో చౌకీదార్ అక్కడికి క్రరూపు కుంటూ వచ్చాడు. హిందీలో ప్రశ్నించి ఆ తరువాత "అరోరాసాబ్" అంటూ పిలిచాడు. అరోరాసాబ్ వచ్చాడు. స్వాగతం చెప్పాడు. గదులు తెరిచాడు. అందులో మంచాలమీద పరుపుల్లేవు. కొళాయిల్లో నీళ్లు లేవు. గోపాల్రావు అన్నీ పరీక్షిస్తుంటే అరోరా సాబ్ "ఇది కొత్తగా కట్టారు. సౌకర్యాలు పూర్తిగా ఏర్పాటవలేదు" అంటూ ఓ చిన్న నవ్వు నవ్వాడు.

"ఇది యింకా గవర్నమెంటు పుస్తకాల ప్రకారం, దీన్ని ఆఫీషియల్ గా కమిషన్ చెయ్యలేదు" అంటూ సమాచారం అందించాడు.

రాత్రైనా అందులో లైట్లు వెలగలేదు. ప్రకితం రాత్రే లైట్లు పోయాయని, అది టెంపరరీ

# కాన్ఫరెన్సుల తిరునాళ్లు

లైనవటంవల్ల ఎవరు బాగుచెయ్యాలో తెలియక ఎవరూ బాగుచెయ్యలేదని అరోరాసాబ్ చెప్పాడు. "ఈ కొవ్వొత్తులుంచండి" అన్నాడు ఎట్ యువర్ సర్వీస్ ధోరణిలో.

"నేనిక్కడుండను. నాకు వేరే చోటు కావాలి" అన్నాడు గోపాల్రావ్.

"అల్లా అయితే మీరు రాక్రాసాబ్ ని కలుసుకోవాలి."

"ఆయనెక్కడుంటాడు?"

"కానఫరెన్స్ జరిగేచోట, మెయిన్ ఆఫీసుంది. అక్కడ."

"ఇప్పుడుంటాడా?"

**అమ్మా! ఉగాది రా! రా!!**

నీ పేరే రాక్షసి గాని
నిన్నుచూస్తే జాలివేస్తున్నది...
నిన్నుమించిన రాక్షసుల
మధ్యకొచ్చి పడుతున్నావు
నిన్ను అల్లకల్లోలంచేసే
అష్టకష్టాల పాల్జేసి
చరిత్రలో రక్కసి పాదల
మధ్య పాతిపెడతారు మా వాళ్లు
నీ పేరులోనే రాక్షసంగాని
మా నైజమే రాక్షసాతి రాక్షసం.
నీ పని పడ్తాం! రా! రా! (వీరాజీ)

"పొద్దున్న ఏడుగంటల నుంచి రాత్రి పన్నెండుదాకా వుంటారు."

ఇంతలో మరో బస్సుడు జనం వచ్చారు. ఆ బస్సు అక్కడ్నుంచి మెయిన్ ఆఫీసుకు పోతుందని అరోరాసాబ్ చెప్పాడు. గోపాల్రావు, సామాన్లని కుటుంబాన్ని తీసుకుని ఆ బస్సెక్కాడు. తీరా ఆ బస్సు మెయిన్ ఆఫీసుకు వందగజాల దూరంలో దింపి చక్కా పోయింది. అక్కడ్నుంచి సామాను మోసుకుంటూ మెయిన్ ఆఫీసు జేరుకున్నారు. ఇంతాజేసి అక్కడ రాక్రాసాబ్ లేడు. ఆ రోజు రాత్రి ఏదో నాటకం వుందని, దాన్ని కాన్ఫరెన్స్ ఆర్గనైజర్స్ డెలిగేట్సుకోసం ఆడిస్తున్నారని, ఆ ఏర్పాట్లు చూడటానికి రాక్రాసాబ్ అక్కడకు వెళ్లాడని చెప్పారు.

"మీరు నాటకానికి వెళ్లదల్చుకుంటే పంపే ఏర్పాట్లు చేస్తాం" అన్నారు వాళ్లు.

"మేం దూరప్రయాణం చేసొచ్చాం. రెస్టు కావాలి."

"అయితే యీరోజు మీ హాస్టలుకి పోయి పడుక్కోండి. రేపు మార్చుకుందురుగాని." అని సలహా యిచ్చి మరో బస్సులో వాళ్లని మళ్లీ కొత్త హాస్టలుకే పంపించారు.

అక్కడ వాళ్లు "మీరు గదుల కద్దె కట్టాలి" అన్నారు.

"నేను ముందే కట్టాను" అంటూ గోపాల్రావు కొవ్వొత్తి వెలుగులో రసీదు వెదకి పట్టుకుని చూపించాడు.

"క్షమించాలి. మాకిచ్చిన కాయితంలో ఆ విషయం లేదు. రేపు రాక్రాసాబ్ తో మాట్లాడండి" అన్నాడు అరోరాసాబ్. గోపాల్రావు జవాబివ్వలేదు.

"ఇల్లాంటి భారీ ఏర్పాట్లు చేస్తున్నప్పుడు చిన్న చిన్న పొరపాట్లు జరుగుతూ వుంటాయి" అన్నాడు మళ్లీ అరోరాసాబ్.

"ఈ రాత్రి భోజనాల మాటేమిటి?" అడిగాడు గోపాల్రావు.

"ఇక్కడేం దొరకదు. అడవి. ఇందాక మెయిన్ ఆఫీసుకు వెళ్లినప్పుడు తినేసి రావాల్సింది."

"ఆ విషయం అప్పుడు చెప్పాల్సింది."

"మీరు తిరిగి ఈ హాస్టలుకే వస్తారనుకోలేదు. క్షమించాలి."

క్షమాపణలతో గోపాల్రావు కడుపు నిండిపోయింది. ఆ రాత్రికి, మిగిలిన ఆకలిని తమతో తెచ్చుకున్న చేగోడీలతోను బిస్కెట్లతోను తీర్చుకున్నారు. వాటర్ బాటిల్లో మిగిలిన నీళ్లని, రామేశ్వరంలో గంగాజలాన్ని వాడుకునే అంత పొదుపుగా వాడుకున్నారు. ఇనప మంచాలమీద హోల్డాళ్లు వేసుకుని పడుకున్నారు.

తెల్లారాక ఎవరో కుర్రాడు టీనీళ్లు బ్రెడ్డు రూమ్స్ కి తీసుకువచ్చి ఇచ్చాడు. అవి తాగి నిద్ర లేచారు జనం. స్నానానికి, కాలకృత్యాలకి నీళ్లు లేవు. జనం ఉగ్రులైపోయారు. రాక్రాసాబ్ అంతు జూస్తామన్నారు. "మా దగ్గర ఖరీదైన హోటళ్ల రేట్లు పుచ్చుకుని థర్డ్ క్లాసు వెయిటింగ్ రూము కన్నా అన్యాయమైన గదులిస్తాడా?" అన్నారు. అనూరుకోలేదు "చూస్తాం" అని బెదిరించారు. అరోరాసాబ్ పరిగెత్తుకు వెళ్లి, వచ్చేటప్పుడు జీపులో మనుష్యుల్ని తెచ్చాడు. వాళ్లు ఏవేవో చేసారు. నీళ్లు లైట్లు వచ్చాయి, రాత్రికి పరుపులు వస్తాయన్నారు.

"అవొచ్చేసరికిఇవిపోతే ఊరుకోం"అన్నారువీళ్లు.

"ఎందు కూరుకుంటారూ! ఊరుకోరు" అన్నారు వాళ్లు.

మనుష్యులు స్నానాలు చేసి కూర్చున్నారు. ఎనిమిదిన్నరకి వస్తుందనుకున్న బస్సు, ఠంగున తొమ్మిది కొట్టేసరికల్లా వచ్చింది. గోపాల్రావు, మణి, సిద్దయ్య మిగిలిన జనం బస్సెక్కారు. ఆ బస్సు కాన్ఫరెన్స్ జరిగే చోటుకి తీసుకువెళ్లింది. అక్కడ మెయిన్ ఆఫీసులో ముందర డెలిగేట్స్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని ఆపైన ఇనాగరేషన్ జరిగే హాలుకి వెళ్లాలన్నారు.

## ఇనాగరేషన్

రిజిస్ట్రేషన్ దగ్గరంతా గందరగోళంగా ఉంది. పదిమంది జనం పన్జేస్తున్నారు. వాళ్లమీద నూరు మంది జనం దాడి చేస్తున్నారు. గోపాల్రావుకి ఆశ్చర్యం వేసింది. పెద్ద పెద్ద సైంటిస్టులు, ప్రొఫెసర్లు కూడా చేపల బజారులోలాగా ఎగబడుతున్నారేమిటా అని. ఇదే కాబోలు నేషనల్ కారెక్టర్ అంటే అనుకున్నాడు. పది నిముషాల్లో వెనకాతల వారి తోపుల్తో గోపాల్రావు ఓ అమ్మాయి ముందర వచ్చి నిలబడ్డాడు. పేరు జెప్పాడు.

"ఇది జి కౌంటర్"

"నా పేరు జి తోనే మొదలవుతుంది."

"ఇక్కడ లేదు ఆర్ ట్రయి చెయ్యండి."

# యువకిరణం



‘‘శైలన’’ బృందంలో వుండి వాళ్ల టీచర్ శ్రీమతి కనకదుర్గతో కలసి ఎన్నో ప్రాంతాలు భిలాయ్, భోపాల్ లాంటి చోట్లకు కూడా పోయి డాన్స్ ప్రోగ్రామ్‌లలో పాల్గొన్న కుమారి టి. నిర్మల యింటర్‌మీడియేట్ చదువు కుంటూనే ‘డాన్స్’లో విజయవాడ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల డిప్లొమాలో సెకండ్ క్లాస్ సంపాదిం చింది. ఈ మధ్యనే తాను టీచర్‌గా బాల బాలికల చేత ఒక స్కూల్లో ప్రద ర్శన లిచ్చింది. ‘డ్యాన్స్ ట్రూప్’తో ఏదైనా ప్రోగ్రాం యివ్వటం చాలా కష్టం అని అప్పటికిగాని తెలియరాలే దన్నది! ఆనాడు కుమారి నిర్మల చేసిన ‘‘నెమలి నృత్యం’’ ప్రేక్షకులందరి ప్రశంసలను అందుకుంది. ‘‘సోది’’ ‘మొక్కజొన్నతోటలో’ లాంటి జానపద నృత్యంతోపాటు కృష్ణ శబ్దతలాంటి కూచిపూడి సంప్రదాయ నృత్యం చేయటం కూడా ఎంతో ‘సర్దా’ అని చెప్పిన నిర్మలకి తీరిక వున్నప్పుడల్లా భరతనాట్యం ప్రాక్టీసు చేసుకోడమే ప్రధానమైన హాబీ! చాలామంది అప్ప చెల్లెళ్ల మధ్య ఆఖరి పాపగా పెరిగినా గారాలు పోకుండా తన పనులన్నీ సొంతంగా చేసుకోడం, ఆడపిల్లలుకూడా సొంతకాళ్లమీద నిలబడే విధంగా ఎదగా లనుకోడం — అలవాటు చేసుకున్న యీ అమ్మాయి ‘వక్కపొడి’ నములడంకన్నా దురభ్యాసాలేమీ చేసుకోలేదని చెప్పింది. రెండు పిల్లల పాఠశాలల్లో పార్ట్ టైమ్ డ్యాన్స్ టీచర్‌గా వుంటూనే యీమధ్యనే సంగీతం కూడా నేర్చు కుంటున్నానని చెప్పింది!

‘సినిమా అంతగా చూడనంది’ పాత దేవదాసు చూసింది. అందులో రాగిణి డ్యాన్స్‌లున్నాయిగా!

పత్రికల్లో సీరియల్‌లు ‘‘వారూ వీరూ’’ అన్న ప్రత్యేకాభిమానం లేకుండా చదివేస్తానంది. సినిమా తారలను చూడాలని ఎందుకుండదు? కృష్ణని విజయనిర్మలని చూడటం తటస్థిం చింది. మొన్నిమధ్య కొల్హాపూర్ లో ‘ప్రోగ్రాం’ యివ్వటానికి టీచర్‌తో వెళ్లగా జలగం వెంగళరావుగార్ని చూసింది. ‘శారద’ మీదా శోభన్‌బాబు మీదా అభిమానం వుంది.

గ్రాడ్యుయేట్ కూడా అయిపోయి డ్యాన్స్ లెక్చరర్ అవ్వాలనుంది. సంప్ర దాయబద్ధమైన డ్యాన్స్‌లతోపాటు ‘ట్విస్ట్’ కూడా కొంచెం నేర్చుకున్నా నని చెప్పిన టి. నిర్మలకు ‘మరీ దూర మైతే’ తప్ప ‘నడవటమే’ అలవాటు. రాజకీయాలమీద యిష్టం లేదు... ‘నాగ నృత్యం’, ‘నెమిలి నృత్యం’ అవీ చేస్తున్నప్పుడు స్టేజిమీద తప్ప వింత వేషధారణ, అల్ట్రామోడర్న్ ఫ్యాషన్‌లు సరదాలు లేవన్నది. కుమారి నిర్మలకి జీవితం వడ్డించిన విస్తరి కాదు... సాధనతో సాధించాల్సినదన్న ధ్యేయం వున్నది! అదే ‘రైటు’ కదా!

—వీరాజీ ★

## కాన్ఫరెన్సుల తిరునాళ్లు

‘‘అదెక్కడ?’’

‘‘ఎడంచేతి పక్కనున్న మూడో అమ్మాయి.’’

ఆ మూడో అమ్మాయి తను కాదని పక్క అమ్మాయిని చూపించింది. తను ఆర్ ఓ డబ్ల్యుతో డీల్ చేస్తోందిట. ఆర్ ఎ ఓ పక్కన అంది. గోపాలావు పక్కకి జరిగాడు. ఆ పిల్ల అయిదు నిముషాల పాటు కాయితాలన్ని గందరగోళం చేసేసి ‘‘మీరు కాన్ఫరెన్స్‌కి రావటంలేదని మీ పేరు కొట్టే సారు’’ అంది.

‘‘నేనల్లా ఎవరికి రాయలేదే!’’

‘‘రాయలేదా?... ర్యాకాసాబ్!’’ అంటూ కేక పెట్టింది.

ఎక్కడకు వెళ్లినా ఈ ర్యాకాసాబ్ పేరు విని పిస్తోందే అని ఆశ్చర్యపోయి అత్రనాగానే ‘‘ఎవ్వనిచే జనించు’’ అంటూ గోపన్న భక్తిగా పద్యం పాడు కున్నాడు మనస్సులో.

‘‘ఈయన పేరు లేదు లిస్టులో. పైగా ఆయన్దగ్గర రసీదు లున్నాయి.’’

‘‘అల్లాగా. అయితే ముందర ఈ బొత్తి ఇన్విటేషన్లు, బాగ్ అవీ డాక్టర్ గోపాలావు కివ్వు’’ అంటూ మరొకరి కోసం వేరుపెట్టిన బొత్తి తీసి ఇచ్చాడు.

‘‘అవతలి శాల్తీ వస్తే!’’ అంది ఆ అమ్మాయి అనుమానంగా.

‘‘అప్పుడు జ్జూద్దాం... డాక్టర్ గోపాలావ్! మీకు మధ్యాహ్నం లంచ్, సాయింత్రం టీ ఇక్కడే ఏర్పాటు చేస్తున్నాం. మీ భార్యకి కూడా! రాత్రిళ్లు మీ ఏర్పాట్లు మీరే చూసుకోవాలి. రోజూ రాత్రి ఓపెన్ ఎయిర్ ఆడిటోరియమ్‌లో ఎంటర్‌టెయిన్‌మెం టుంటుంది. ఇవాల్టి టిక్కెట్లు అయిపోయాయి. రేపు డాన్సువి ఇస్తున్నాను తీసుకోండి.’’ అంటూ వివరాలిచ్చాడు ర్యాకాసాబ్.

గోపాలావు కష్టమో నిష్ఠూరమో ఆ హాస్టల్లోనే ఉండదల్చుకుని ర్యాకాసాబ్‌ని మార్చమని అడగ లేదు.

గోపాలావ్ వెళ్లి సిద్దయ్యతో ‘‘మా యిద్దరికి తిండి ఏర్పాట్లిక్కడే చేసారు మావయ్యా! నువు బయటికి వెళ్లి భోంచేసి రావాలి.’’ అని చెప్పాడు.

‘‘నా గొడవ నే బడతాలేరా!’’ అన్నాడు సిద్దయ్య. మంత్రిగారొచ్చే టయిమైంది. డెలిగేట్లు, వాళ్ల స్వజనం హాల్లో సర్దుక్కూర్చున్నారు. సిద్దయ్య బయటే నిలబడ్డాడు.

మంత్రిగారు గంటన్నర ఆలస్యంగా వచ్చారు. సిద్దయ్య ఎదురెళ్లి నమస్కారం పెట్టాడు. సిద్దయ్య వేసుకున్న ఖద్దరు బట్టలు, అతన్లోని చొరవ, అంతకుమించి చదువుకోని వాలకం గమనించి ‘‘మన్లోవాడే’’ అనుకున్నారు మంత్రిగారు. అందుకని ‘‘బావున్నారా?’’ అని అడిగాడు తెలుగులో.

‘‘మీరు... పంచాయితీకి వచ్చినప్పుడు ఏర్పాట్లు చేసింది నేనే. గుర్తున్నానా?’’ అని అడిగినట్టుగా తనెవరో గుర్తు చేసాడు. మంత్రిగారికా ఏర్పాట్లు గుర్తున్నాయి. అందుకని తన పదవి పోయేలోపల మరోసారి అక్కడకి వెళ్దాం అనుకుంటున్నాడు.

‘‘మంచివారే! మీరు గుర్తులేకుండానా? సుబ్బారెడ్డిగారెల్లా ఉన్నారు? మిమల్నందర్ని చూడ టానికి ఓసారి మీ ఊరొద్దాం అనుకుంటున్నా’’ అంటూ చనువుగా సిద్దయ్య భుజంమీద చెయ్యేసి లోపలికి నడిచారు మంత్రిగారు. ‘‘తప్పకుండా రండి’’ అంటూ సిద్దయ్య ఆహ్వానించాడు.

మంత్రిగారితో వస్తున్న సిద్దయ్య మావని చూసి గోపాలావాశ్చర్యపోయాడు. మంత్రిగారు స్టేజెక్కేవరకు సిద్దయ్య పక్కనే కూర్చున్నారు. ఆర్గనైజర్స్‌కి సిద్దయ్యకి మర్యాద చెయ్యక తప్ప లేదు.

కాన్ఫరెన్సు హాల్లో, నడికొప్పు ముళ్లవాళ్లు, వాల్జెడలవాళ్లు, స్లీవ్‌లెస్‌వాళ్లు, ఫుల్ స్లీవ్స్‌వాళ్లు, రక రకాల ఆడవాళ్లున్నారు. కాన్ఫరెన్సు హాలు పెళ్లి నాటి రిసెప్షన్‌లాగా కోలాహలంగా ఉంది. మంత్రి గారు పదకొండూ పది వేసేసరికల్లా వేదికమీదకు ఎక్కారు. ఆయనతోపాటు ఆ యేటి కాన్ఫరెన్సుకి అధ్యక్షుడైన ప్రొఫెసర్ నవనీతచోర్ వేదికమీదకు వెళ్లాడు.

గాయకులు మృదు మధురంగా ప్రార్థన పాడారు. మంత్రిగారు నమస్కారం పెట్టి కూర్చున్నారు. ఆపైన కార్యదర్శి వచ్చి మంత్రిగారు పొద్దున్నే డెహ్రాడూన్ నుంచి కాన్ఫరెన్సుకి సరియైన టైముకి జేరుకోవాలనే సదుద్దేశంతో కార్లో బయల్దేరారని, అయితే దార్లో ప్రజలు చీటికి మాటికి కారాపి కష్ట సుఖాలు వెళ్లబోసుకోడం, సున్నిత మనస్కులైన మంత్రిగారవన్నీ ఓపిగ్గా వినటంవల్ల ఆలస్యం అయిం దని చెప్పాడు. గోపాలావ్ వెనకాత లెవరో ‘‘ఘెరావ్ చేసారని చెప్పరాదూ?’’ అని నెమ్మదిగా అన్నారు.

పదకొండున్నరకి మంత్రిగారు లేచారు. నమ స్కారం పెట్టారు. తనకారోజు కార్యవర్గంవారు కార్యక్రమంలో ఓ పావుగంట కేటాయించారని, ఇచ్చినంతలోనే ముగిస్తానని చెప్పి మంత్రిగారుపన్యాసం అందుకున్నారు. అందులో ఆర్ అండ్ డి అన్నారు. ఎస్ అండ్ టి అన్నారు. ఎ అండ్ బి అన్నారు. నెహ్రూ అండ్ గాంధీ అన్నారు. అదీ అండ్ ఇదీ అన్నారు. ఇంకా చాలా అన్నారు. అయితే ఉపన్యాసం చాలా జనరల్‌గా ఉంది. ఎంత జనరల్‌గా ఉందంటే ఆ ఉపన్యాసం ఏ పరిస్థితుల్లో ఇచ్చినా అతికిపోతుంది. ఎవరికి ఉపయోగపడనంత జనరల్‌గా ఉంది. పన్నెం డయ్యేసరికి మంత్రిగారు నమస్కారం పెట్టి ఉప న్యాసం ముగించి తనకి వేరే పన్లున్నాయని సభకి శుభాకాంక్షలు, క్షమాపణలు చెప్తూకుంటూ నిష్క్ర మించారు.

[ఇంకా వుంది]

# కాన్ఫరెన్సులు అనబడే తిరునాళ్ళ కథలు

కవన శర్మ

*[గత సంచిక తరువాయి]*

**దండుకున్న అమ్మకి పది కూరలు కథ**

పన్నెండైంది. అధ్యక్షుడైన ప్రొఫెసర్ చోర్ అధ్యక్షోపన్యాసం మొదలుపెట్టాడు. అతగాడు ఈ దేశంలో గత పదిసంవత్సరాలుగా ఆ శాస్త్రంలో వేరు వేరు శాఖల్లో జరిగిన పరిశోధనల సారం వివరిస్తూ, తన పాండిత్యం ప్రదర్శిస్తూ నలభై నిముషాలు మాట్లాడాడు.

గోపాల్రావ్, ప్రొ. చోర్ తాలూకు సర్వతో ముఖమైన పాండిత్యం చూసి ఆశ్చర్య పోయాడు. గోపాల్రావ్‌కి తన ప్రత్యేకమైన శాస్త్రంలోకూడా అంత అపారమైన పాండిత్యం లేదు. అందుకని ఆపకుండా చప్పట్లు కొట్టాడు. అది చూసి "మన గురుడివ్వాళ చాలామందిని ఇంప్రెస్ చేసి పారేసినట్టు న్నాడు." అన్నాడు వెనకాతల వాళ్లలో ఒకడు.

"మస్కా కొట్టడంలో మనవాడిని మించిన వాడు లేడు" అన్నాడు రెండోవాడు.

గోపాల్రావ్ వెనక్కు తిరిగి వాళ్లతో పరిచయం చేసుకుని మాటలు కలిపాడు. ఆ పైన మీరెవరని అడిగాడు.

"మేం ప్రొఫెసర్ చోర్ దగ్గర పూర్వం పన్చేసి నెగ్గుకొచ్చిన శిష్యులం" అన్నారు వాళ్లు.

"మీరిందాక మస్కా కొట్టడం అంటు న్నారేమిటి?" అని అడిగాడు గోపాల్రావ్.

"పూర్వం నవనీత చోరుడు తను నవ నీతం దొంగలించి, తను తిని అరిగించుకొని, అందరి ముఖాలకి, తను సంపాదించిన, వెన్న పులిమి మురిపించాడు. ఈయన అందరు చదివి అర్థం చేసుకున్న విజ్ఞానాన్ని కాయితాల మీద రాసుకొచ్చి చదివి మురిపిస్తున్నాడు. ఈ మాట మేం అన్నట్టు మీ రెవరితోను అనకండి" అన్నారు వాళ్లు.

"అసలు కథ చెప్పండి" అనడిగాడు గోపాల్రావ్. వాళ్ళు బతిమాలించుకుని ఆ పైన చెప్పారు. దాని సారాంశం.

ప్రొ. చోర్‌కి వెన్నంటే ఇష్టంలేదు. అందుకని పేర్లో ఆ భాగం కుదించేశాడు. కాని ఈ వెన్నంటే ఇష్టంలేని పెద్దమనిషికి కీర్తంటే విపరీతంగా ఇష్టంఉంది. అందుకని "కీర్తి కడ్డదారులారు" అంటూ పరిశోధన చేశాడు. ధైర్యంగా అందరి పరిశోధనలను సంగ్రహించి పేపర్లు వ్రాస్తూ ఉంటాడు. తెలిసినవాళ్లు నవ్వుకుంటారు తెలియని వాళ్లు అతన్ని మహాజ్ఞాని అను కుంటారు పండుకున్నఅమ్మకి ఒకటేకూర దండుకున్నఅమ్మకి పదికూరలుకదా! అందు కని ప్రొ చోర్‌కి పదిశాఖల్లోను పాండిత్యం ఉన్నట్టే లెక్క. ప్రపంచంలో ఈ విషయం తెలియని అమాయకులే ఎక్కువ. అందుకని వాళ్లంతాజేరి ప్రొ. చోర్‌ని ఈ కాన్ఫరెన్స్‌కి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

ప్రొ. చోర్‌కి మొదట కొంచెం భయ వేసింది, ఉపన్యాసం సరిగా ఉండదేమోనని. ఆపైన అల్లాంటి కష్టమైనపని గొప్పగాచేసి కీర్తి సంపాదించాలన్న వల్లమాలిన కోరిక కలిగింది. అందుకని ఆయనకింద ప్రస్తుతం పన్చేస్తున్న శిష్యులకి పూర్వాశ్రమంలో



దేశంలో పోగుపడ్డ విజ్ఞానం మీద వ్యాసాలు వ్రాసి పంపమన్నాడు. మన పవిత్ర భారతదేశంలో గురువు ఎల్లాంటివాడైనా గురు భక్తికి లోటు లేదు. నాకిది కావాలని గురు వడిగితే అయిష్టంతోనైనా ఆ పనేస్తాం కాని మానెయ్యం కదా! అందుకని ఓ పదిమంది పది శాఖల్లో విషయాల గురించి వ్యాసాలు వ్రాసి పంపించారు. అవన్నీ కలిసి ప్రొ. చోర్ ఎడిట్ చేసుకున్నాడు. కాని ఆ విషయం అందరికి తెలియటం ఇష్టంలేక ఎవరికి అందులో కృతజ్ఞతలు చెప్పకోలేదు.

అది విన్న గోపాల్రావ్ "ఇదంతా నిజమేనా?" అని అడిగాడు.

"మీర్నమ్మరా? అయిదో పేజీలో ఆరో పేరా చూడండి. అది నిజానికి మీ పేపర్లోది. అది నేను రాస్తూ "ఈ విషయంలో డాక్టర్ గోపాల్రావ్ అభిప్రాయం ఇది" అంటూ రాసాను. అంటే నేను ఒరిజినల్ డ్రాఫ్ట్‌లో మీకు క్రెడిట్ ఇచ్చాను. కాని ప్రొ. చోర్ అదీ సిపారేసి అవన్నీ తన స్వంతం అభిప్రాయం కింద రాసాడు. నిజానికి శాఖలో అతనికి ఓ అంటే ఠం రాదు. అంత వ్యాఖ్యానం చేసే శక్తేది."

గోపాల్రావ్ అప్పుడా పేపరు శ్రద్ధగా చదివాడు. ప్రొ. చోర్‌కి తన అధ్యక్షోపన్యాసం ఎక్కడో ఒకరో అరో తప్పించి స్వన శల్య పరీక్ష చేస్తూ చదవరన్న విషయం తెలిసుండాలి.

"పదండి ఆలస్యం అయితే లంచ్‌లో ఏం మిగలదు." అంటూ శిష్యులు దారి తీసారు. డాక్టర్ గోపాల్రావ్, మణితో సహా అనుసరించాడు.

**తిండి తిప్పలు**

అక్కడ్నుంచి అందరు భోజనాల ఆవరణలోకి నడిచారు. అక్కడ శాకాహారులకి, మాంసాహారులకి వేరు వేరుగ ఏర్పాటు చేశారు. ఆడ, మగా, పిల్లా మేకా అంతా కలిసి అయిదారు వందలమంది జనం ఉన్నారు. తిండి నాలుగైదు బల్లలమీద పెట్టి ఎవరి తిప్పలు వాళ్ళను పడమన్నారు. పెద్ద పెద్ద శాస్త్రజ్ఞు లంతా ఒక క్రమంపాటు లేకుండా భోజనాల మీదకు ఎగబడుతున్నారు. కొంచెం పెట్టుకుని "మళ్ళీ తీసుకోవచ్చులే అవసరం అయితే" అన్న ధోరణిలో కాక "మళ్ళీ ఇంత శ్రమ ఎవడు పడ్తాడు?" అన్న ధోరణిలో పళ్ళాల్నింపుకుంటున్నారు. సిద్దయ్య, గాలం, చోర్ వాళ్ళ గుంపులో లోపలికి వచ్చారు. బాడ్జీ బాబులు సిద్దయ్యకి అన్నీ ప్రత్యేకంగా తెచ్చి అందించారు. గోపన్న, మణి దొమ్మిలోకి వెళ్ళక బయటే ఉండిపోయారు.

పావు గంటయ్యేసరికి జనం పల్చబడ్డారు. బట్లర్లు మళ్ళీ గిన్నెల్నింపుకువచ్చి బల్లలమీద పెట్టారు. తినడానికి ఒకలిద్దరు తప్పించి లేరు. గోపన్నా, మణి నింపాదిగా తినటం మొదలుపెట్టారు.

ఇంతలో ఎవరో "అదిగో! అక్కడ! అయిస్‌క్రీమ్ ఇస్తున్నారు" అన్నారు. అంతా అటు పరిగెత్తారు. యధాశక్తి, రెండు మూడు తీసుకుని, తాము తమ కుటుంబం తృప్తిగా తిన్నారు. ఆలస్యం అయినవాళ్ళకి అయిస్‌క్రీమ్ మిగల్లేదు.

"గోపన్నా ఇటూ ప్రొఫెసర్ గార్ని న్ను జూస్తార్ట" అంటూ సిద్దయ్య కేక పెట్టాడు.

గోపన్న, మణి అటుకేసి వెళ్ళారు. డాక్టర్ గాలం వాళ్ళని ప్రొఫెసర్ చోర్‌కి పరిచయం చేసాడు. బాడ్జీలవాళ్ళు ఎక్కడ్నుంచో అయిస్‌క్రీమ్ తెచ్చిచ్చారు.

ఆ గుంపులో గాలం, సత్యనారాయణరాజుని ఊరికే మొహమాట పెట్టేస్తున్నాడు. మూర్తేశ్వర్, యూ. ఎన్.లో పలుకుబడి కల పెద్దమనిషి జోకులకి కితకితలు పెట్టుకుని మరీ నవ్వుతున్నాడు. ప్రొఫెసర్, మిగిలిన జనాన్ని చుట్టూ వేసుకుని వాళ్ళకి తెలియని విషయాలేవో అడిగి తెల్సుకుని, ఆ విషయాల గురించి కోసేస్తున్నాడు. అదే తెలివైనవాడికి, తెలివి తక్కువవాడికి తేడా. తెలివి తక్కువవాడు అందరికి తెలిసిన విషయాల్లో డబాయిస్తాడు. తెలివైనవాడు, అందరికి తెలియని విషయాల్లో డబాయిస్తాడు.

పెళ్ళికాని అమ్మాయిల చుట్టూ యువక శాస్త్రజ్ఞులు, కొండకచో పెళ్ళయిన అందమైన ఆడవాళ్ళ చుట్టూ మారిస్ షివాలియర్స్ రంగుల రాట్నం తిరుగుతున్నారు. కాన్ఫరెన్స్ తిరునాళ్ళంత హడావిడిగాను ఉత్సాహంగాను ఉంది.

**మొదటి రోజు శాస్త్రజ్ఞుల సదస్సు**

భోజనాలయ్యాక కాన్ఫరెన్సు మొదలైంది. మణి, సిద్దయ్య అలా కనాట్ ప్లేసులో తిరిగి పాయింత్రానికి వస్తామంటూ గోపన్నని వదిలేసి వెళ్ళిపోయారు. ఓ జాతీయ సంస్థలో పెద్ద తలకాయ అయిన డాక్టర్ మేఘనాథ్ మొదటి భాగానికి అధ్యక్షుడు.

"పొద్దున్న అనుకోని పరిస్థితుల వల్ల కార్యక్రమం ఆలస్యం అయింది అందుకని పొద్దున్న భాగం కూడా మధ్యాహ్నపు కార్యక్రమంతోపాటు నడపాల్సొస్తోంది. కనుక మిత్రులు శక్తికొద్ది మితభాషులవుతారని ఆశిస్తున్నాను." అంటూ కార్యక్రమం మొదలుపెట్టాడు.


మొదటి పేపర్ బృహస్పతిది. బృహస్పతి రామాయణ కాలం నుంచి ఆ విషయం ఎంతో ప్రాముఖ్యతని సంతరించుకుందని, అదని ఇదని, అసలు పేపర్లో ఏముందో చెప్పకుండా ఓ అరగంట లాగించేసాడు. ఆపైన "కాలం పరిమిత మవడంవల్ల అసలు విషయం గురించి విపులంగా చెప్పటానికి వీల్లేకపోయింది." అంటూ ముగించాడు.

ఆ పేపరును విమర్శించడానికి వేదికమీదకు వచ్చిన మేధావి ఆ సమస్య అంతకుముందే ఉగాండాలో పరిష్కరింపబడిందని, తను నాలుగేళ్ళ క్రితం అచ్చేసిన పేపర్లో ఆ విషయం స్పష్టంగా వ్రాసానని అన్నాడు. ఆపైన వ్యక్తిగతమైన విమర్శకు దిగాడు. మొత్తం పావుగంట తినేసాడు.

బృహస్పతి గుంపునుంచి ఇంద్ర అన్నవాడు లేచి బృహస్పతి తన పేపర్లో చెప్పదల్చుకున్న విషయాన్ని మేధావి సరిగ్గా అర్థం చేసుకోలేదంటూ మొదలు పెట్టాడు. మేఘనాథ్, సమర్థించుకునే పని బృహస్పతికే వదిలిపెట్టమన్నాడు. అందుకని ఇంద్ర బృహస్పతిని పొగుడుతూ ఓ పావుగంట మొదలు పెట్టాడు. అసలు విషయం వదిలేసి అందరు అప్రస్తుత ప్రసంగం చేస్తుంటే ఇదేమన్నా అష్టావధానమా అని ఆశ్చర్యపోయాడు గోపన్న. పేపర్లోని కొత్త విషయాన్ని, అవధుల్ని బయటకు తెచ్చే చర్చ అసలు జరగనేలేదు. మనం అమెరికావాళ్ళ దగ్గర అన్నీ నేర్చుకున్నాం కదా! ఇదెప్పుడు నేర్చుకుంటామో కదా! అని బాధపడ్డాడు గోపాల్రావ్. అప్పుడే గంటైంది.

ఇంకో రెండు గంటల సమయం ఉంది. పది

## ——యువతరం——



ఇంచుమించు విడుదలయిన ప్రతి సినిమా చూసే అలవాటున్న ఎం. రామకృష్ణారావు కాలేజీలో వున్న చిన్న లైబ్రరీకి అప్పుడప్పుడు వెళ్తాడు. డిటెక్టివ్ నవలలు చాలా యిష్టం. 'చక్రధర్' అంటే మిక్కిలి యిష్టం. ఫైనల్‌యియర్ బికామ్ చదువుకుంటున్నాడు. పరీక్షలు వాయిదా పడటంవల్ల విద్యార్థులకు నష్టమే ఎక్కువ. పైగా మిట్టమధ్యాహ్నం ఎండల్లోపోయి పరీక్షలు రాయాలి అన్నాడు. రాజకీయాలను ప్రస్తావిస్తే కాలేజీ రాజకీయాల్లో తిరుగుతుంటానన్నాడు. అంటే "కాలేజీ రాజకీయాలు" కూడా యీ దేశంలో తతిమ్మారకాల రాజకీయాలకుమల్లే వాడుకలోకి వచ్చేయన్నమాటేగా ... సినిమా తారలని చూడాలనుండదుకాని కనపడితే చూస్తాడు...విజయవాడలో వుంటున్నాడు. తెలుగు మహాసభలకి సినిమా తారలు యిచ్చిన ప్రదర్శనలను చూశాడు. మరి సినిమా తారలు కనపడకుండా ఎలా తప్పించుకుంటారు? ... రామకృష్ణ స్కూటర్ లేదా సైకిల్ లాంటి రెండు చక్రాల మీదనే తిరుగుతానని చెప్తాడు.

అమ్మాయిలను అంటే తోటి విద్యార్థినులను ఎప్పుడోకాని ఏడిపించడుట! అంచేత వాళ్ళ చేతుల్లో తనకు పరాభవం జరగలేదు — మరేనండి "చెడ్డ అలవాట్లు" లేవు అంటూ పోజుకొట్టడం రామకృష్ణకి ఇష్టం లేదు ... కిల్లీ వేసుకుంటాడు ... ఎప్పుడేనా చతుర్ముఖ పారాయణం కూడాచేస్తాడు. ధరలు పెరిగిపోతున్నాయంటే — దానిక్కారణం అవినీతిని పెంచుతున్న ప్రజలు కారణం అంటున్నాడు రామకృష్ణ. చదువు పూర్తి అయ్యాక పుద్యోగం చేద్దామని ఉబలాటపడే ఈ యువకుడు— "బాడ్‌మింటన్" ఆడతాడు. దానిక్కారణం ఉంది. వాళ్ల కాలేజీలో వున్న ఆటల మైదానం చిన్నది! చురుకైన రామకృష్ణ లాంటి యువకులు పూనిక వహించినప్పుడు కొండంత పనులను కూడా సులువుగా చేయగ్గలు ... వీళ్ల చురుకుతనాన్ని పెద్దవాళ్ళు సద్వినియోగం చేసుకోడంలోనే వుంది దేశం రేపటి చరిత్ర!

[కృష్ణానంద్]

పేపర్లు చర్చించాల్సి ఉంది. "అందుకని కాన్ఫరెన్స్‌కి రాని రచయితల పేపర్లు అసింటా పెట్టాను" అని మేఘనాథ్ చెప్పి "చర్చించదల్చుకున్నవాళ్ళు కాయితాల మీద రాసిస్తే రచయితలకి పంపి జవాబు తెప్పిస్తాం" అన్నాడు.

"మొదటి పేపరైన బృహస్పతి పేపరుమీద జరిగిన చర్చ ప్రొసీడింగ్స్‌లో వేస్తాం. కనుక చర్చించినవాళ్ళు, వాళ్ళిక్కడ అన్నదే కాయితంమీద రాసిస్తే సంతోషిస్తాం" అన్నాడు.

"మేం చెప్పదల్చుకున్నదేదో చెప్పాం. సదస్యులకి తెల్సింది. రాసివ్వడానికంటూ ప్రత్యేకంగా ఏముంది" అంటూ చర్చకులు తప్పించుకున్నారు.

**కృతజ్ఞతా పత్రం కథ**

మిగిలిన రెండు గంటల కాలాన్ని మేఘనాథ్ అయిదు పేపర్లకి పంచాడు. వాటి రచయితలు మాత్రమే కాన్ఫరెన్స్‌కి వచ్చారు. పేపరుకి ఇరువై నాలుగు నిముషాలు. అంటే ప్రెజెంటేషన్‌కి పన్నెండు నిముషాలు, డిస్కషన్‌కి పన్నెండు నిముషాలు అంటూ మేఘనాథ్ కేటాయించాడు. మిగిలిన అయిదు పేపర్లలోను, మూడో పేపరు మేఘనాథ్‌ది అది కృత్రిమ మేఘాలను తయారుచెయ్యటం గురించి అందులో డాక్టర్ మేఘనాథ్ నిపుణుడు. తనకి, అధ్యక్షుడుగా తను కేటాయించిన కాలం పన్నెండు నిముషాలేనన్న విషయం మర్చిపోయి అరగంటసేపు అనర్గళంగా ఉపన్యసించారు. గోపాలరావ్ మంత్రముగ్ధుడిలావిన్నాడు.ఉత్సాహంతో చప్పట్లుకొట్టాడు.

"మీరు నన్ను గుర్తుపట్టినట్టులేదు" అన్నాడు గోపాలరావ్ పక్కన కూర్చున్న తను.

"మీరు..."

"నేను గజనీని. పూర్వం మేఘనాథ్ దగ్గర పి. హెచ్. డి. కి పన్చేసినవాడిని. మీకింకా గుర్తురాలేదా? మీరు, మీ మావయ్య, దేశాటనంమీద బయల్దేరారు. మీరేమో ఇండియాలోనే పి. హెచ్. డి. చేస్తానని.వద్దని ఆ ముసలాయనాను. అన్నట్టు ముసాలయనంటే ఆయనకొక్కోపంవస్తుందికూడాను.ఆయనే నెగ్గాడని మీరమెరికా వెళ్ళారని తరవాత తెల్సింది."

"అవును గుర్తుకు వచ్చింది."

"మీకు మేఘనాథ్ చేసిన రిసెర్చి, ఇచ్చిన ఉపన్యాసం చాలా నచ్చినట్టుంది?"

"అవును చాలా బాగా నచ్చింది. ఆ ఫీల్డులో ఆయన అథార్టీ!"

"అద్సరేగానిమీరుఆయనతనపేపరుచివర్న రాసిన ఎక్నాలెడ్జిమెంటుచదివారా?" అంటూగజనీఅడిగాడు.

"లేదండీ!" అంటూ గోపాలరావ్ అప్పుడు చదవటం మొదలుపెట్టాడు.

"ఎల్లాఉంది?"గజనీ కుతూహలంగా అడిగాడు.

"ఏం అల్లా అడుగుతున్నారు?" ఈ ప్రశ్న గోపాలరావ్ అడిగాడు.

"మీకర్థంకాలేదన్నమాట.మీరోసారిఅదిబిగ్గరగా చదవండి." అని గజనీ కోరాడు. గోపాలరావ్‌చదివాడు.

"ఈ విషయంపై పరిశోధన చెయ్యమని కోరిన ప్రభుత్వానికి రచయిత కృతజ్ఞుడు. అభివృద్ధి చెందుతున్న దేశాలకి సహాయం చేసే సంస్థ ఈ పరిశోధన చెయ్యటానికి కావలసిన విరాళం ఇచ్చింది. ఆ సంస్థకు రచయిత మిక్కిలి కృతజ్ఞుడు. ఈ పరి



శోధనలో ముఖ్య భాగమైన సిద్ధాంత రూపకల్పన చేసిన నా సహాయకుడు డాక్టర్ రామనాథానికి నా కృతజ్ఞత. ప్రయోగాల విషయంలో నాకు విపరీతంగా సహాయం చేసిన డాక్టర్ ఖాన్‌కి నేను ఋణపడి ఉన్నాను. సిద్ధాంతాన్ని, ప్రయోగాన్ని, సమన్వయం చెయ్యటంలో సహాయం చేసిన డాక్టర్ అబ్రహాంకి నా కృతజ్ఞత వ్యక్తపరుస్తున్నాను."

గోపాలరావు చదవటం పూర్తయ్యాక గజనీ గోపాలరావు చెయ్యిపట్టుకుని బయటకు లాక్కు

### వ్యత్యాసం

ఎండిపోయిన గుండెతో — మండిపోయే ఎండలో,
కండలను కరగించుకుంటున్నాడు,
కడుపు మాడ్చుకుంటున్నాడు — ఒకడు.
ఎండంటే ఏంటో తెలియకుండ,
ఎయిర్ కండిషన్డ్ బిల్డింగులో,
ఎలవాగల కలకలా రావాల మధ్య,
నిషాలో ఖుషీ చేస్తున్నాడు — వేరొకడు.
కన్ను మూసినా, తెరచినా—కనిపించని అంధకారంలో,
కడుపు చేతబట్టుకుని పోతున్నాడొకడు —
క్షణికమైన తన జీవితాన్ని — మరో క్షణం
పొడిగించుకోటానికి.
పాడుబడిన దేవాలయంలా వున్న, ఎండు దేహాన్ని
ఈడ్చుకుంటూ,
'అమ్మా! ఒక ముద్ద' అంటున్నాడు,
అడుక్కోటానిక్కూడా శక్తిలేని అనాథుడు —
ఆ నారాయణుడు సృష్టించిన దరిద్రనారాయణుడు.
పీపా కడుపుతో, మేరువులాంటి శరీరంతో,
డన్‌లప్ మెత్తలమీద కదలలేక,
దొర్లుతున్నాడు — పొర్లుతున్నాడు.
ఆలేప్పేయన్లకు ఆహారాన్నందిస్తున్నాడు,
ఆనందిస్తున్నాడు;
అతడు నాయకుడు — నాయకులు సృష్టించిన
వినాయకుడు.
కరుణ లేకుంటేనేమి, కాగితపు నోట్లున్న
మహారాజతడు
కలిమిరాణికి ముద్దుల ప్రియుడు.
అంతా మనుషులే — కాని మనుషుల్లా బ్రతకటంలేదు,
రకరకాల తెగలు — రంగు రంగుల వలలు,
ఇదో వింత సృష్టి — విచిత్రమైన సృష్టి,
ఇది ఇలాగే సాగుతుందా? — ఇలాగే సాగాలా?

— ఆదిరాజు రామారావు

పోయాడు. అక్కడ ముగ్గురు వ్యక్తులు గోడకేసి తలలు బాదుకుంటున్నారు. వాళ్ళని చూపిస్తూ "వాళ్ళేరామనాథం,ఖాన్,అబ్రహాంలు" అన్నాడుగజనీ.

"ఎందుకల్లా తలలు గోడకేసి కొట్టుకుంటున్నారు? వాళ్ళ బాస్ అంత చక్కగా లోపల ప్రెజెంట్ చేస్తుంటే?" అని అడిగాడు గోపాలరావు.

గజనీ చెప్పటం మొదలుపెట్టాడు... దేశంలో ఈ మధ్య కరువూ కాటకాలు ప్రబలిపోయాయి కదా! అది చూస్తుంటే గవర్నమెంటుకు మతిపోయింది. "ఇంద్రయాగం చేస్తేనో" అన్నారు కొందరు. గుల్జారీలాల్‌నందా కాబినెట్‌లో లేదుకదా! ఎవడూ వినిపించుకోలేదు. వానలు కురిపించాలంటే ఏం చెయ్యాలా అని బుర్రలు బద్దలుకొట్టుకున్నారు. అల్లా బుర్రలు షేక్ చెయ్యగా చెయ్యగా ఒకడికి "వానలు కావాలంటే ఇంద్రుడే కావాలేమిటి? మన మేఘనాథ్ లేడూ అతన్నేత కురిపిస్తే పోలా వానలు" అన్న బ్రెయిన్‌వేవ్ వచ్చింది. అదే బయటకి అన్నాడు. గవర్నమెంటు మేఘనాథ్‌కి కృత్రిమ మేఘాలు తయారు చెయ్యమని ఆదేశం పంపింది.

ఆయన ఆ పని ఈ ముగ్గురికి అప్పజెప్పాడు. వీళ్ళు ఆ పని జేసారు. అయితే వీళ్ళు సూచించిన పద్ధతి లాబొరెటరీలకే పనికొస్తుంది. అంతేగాని లార్జ్ స్కేలులో వానలు కురిపించడానికి పనికిరాదు. వీళ్ళ పరిశోధన మరోదానిక్కూడా పనికొస్తుందని వాళ్ళకి తెల్సు. అది కాన్ఫరెన్సులకి పేపర్లు రాయటానికన్నమాట.

అందుకని వీళ్ళు ముగ్గురు మేఘనాథ్ దగ్గర కెళ్ళి పేపర్ రాస్తామన్నారు. "ఆ కాయితా లిటు యండి. నే జూస్తా" అంటూ మేఘనాథ్ వాళ్ళ దగ్గర అవి తీసుకున్నాడు. అవన్నీ తీసుకునిమేఘనాథ్ పేపర్‌రాసాడు.ఆ పేపర్ కాన్ఫరెన్సుకిపంపాడు. పైగా వీళ్ళతో "మీ అందరి పేర్లూపెట్టాను." అని చెప్పాడుట. దానికే వీళ్ళు సంతోషించారు.

ఈ మధ్య తెలుగు సినిమాల్చూస్తున్నారా? అందులో మొగుడిలా ఉన్న మంచివాడు, ఇతడే తన మొగుడని నమ్ముతున్న పతివ్రత దగ్గర, అవునని కాదని చెప్పకుండా తెలివిగా మసలుకుంటూ ఉంటాడు. "ఏమండి నన్నన్యాయం చెయ్యకండి" అంటుంది. అప్పుడు "నీ భర్త నిన్ను అన్యాయం ఎప్పుడూ చెయ్యడు" అంటాడితడు. అల్లాగా నిజం చెప్పకుండా, అబద్ధం ఆడకుండా మేఘనాథ్ "పేపరుమీద మీ పేర్లున్నాయి" అన్నాడు. అవెక్కడో చెప్పలేదు. వీళ్ళు రచయితల స్థానంలో అనుకున్నారు. ఇవాళ ప్రొసీడింగ్స్ యిచ్చినప్పుడు వీళ్ళిదేమని అడిగితే "నేను సరిగ్గానే చెప్పాను. మీరే నన్ను సరిగ్గా అర్థంచేసుకోలేదు. నేనన్న మాటకి మీగ్గావాల్సిన అర్థం చెప్పుకున్నారు" అన్నాడు మేఘనాథ్.

అందుకని ఏమనాలో తోచక పొద్దున్నుంచి వీళ్ళిల్లా తల బాదుకుంటున్నారు.

అంటూ గజనీ కథ ముగించాడు.

అంత బాధపడేబదులు, వెళ్ళి దెబ్బలాడటమో లేక యిప్పుడు చర్చా సమయంకదా! వెళ్ళి అసలు విషయం బయటపెట్టడమో చేస్తే నయంకదా!" అన్నాడు గోపాలరావ్.

"ఉన్న ఉద్యోగాలూడిపోడానికా! పేదవాడి కోపం పెదవికిచేటు! పెద్దవాళ్ళు ఏంచేసినా చిన్నవాళ్ళు భరించటం నేర్చుకోవాలి. మరీ బాధ ఎక్కువైనప్పుడు బాస్ దగ్గర కోపం వెళ్ళగక్కినా మరుసటి రోజు మంచి ఏమీ జరగనట్టు ప్రవర్తించకపోతే అన్యాయం చేసిన బాస్‌కి కోపం వస్తుంది. మరింత అన్యాయం చేస్తాడు.

అట్నొడండి. అప్పుడే వాళ్ళు మొహాలమీదనవ్వు పులుముకుని లోపలికి వెళ్తున్నారు" అన్నాడు గజనీ.

మేఘనాథ్ పేపర్‌మీద చర్చ ముగిసేసరికి, లోపలికి వెళ్ళిన ముగ్గురు మిగిలిన వాళ్ళందరితోపాటు చప్పట్లు కొట్టారు. గోపాలరావ్‌కదో కొత్త అనుభూతి! (ఇంకా వుంది)

# కాన్ఫరెన్సులు అనబడే తిరునాళ్ళ కథలు

కవన శర్మ

## రెండోరోజు

రెండోరోజు కుర్చీలో డాక్టర్ గాలం కూర్చు న్నాడు. అతని కెదురుగా వున్న కుర్చీల్లో సగానికి సగం ఖాళీగా వున్నాయి. ఆ క్రితంరోజు పేపర్లు చదివేసిన శాస్త్రజ్ఞులు సస్నేహ బృందంగా యింక మాకీ కాన్ఫరెన్సుతో సంబంధం లేదని ఊళ్లో బలదూరు తిరగటానికి పోయారు కాన్ఫరెన్సులకి వచ్చి పేపర్చదవటం అనే మొక్కుబడి తీరగానే, రెక్కలొచ్చిన పక్షుల్లాగా ఎగిరిపోయారు. ఉన్న వాళ్లల్లో ఆరోజు పేపర్ల రచయితలు, మర్నాటి పేపర్ల రచయితలు వున్నారు. చర్చించాల్సినవి పొద్దున్నే పది పేపర్లు సాయంత్రం మరో పది వున్నాయి. కాఫీ విరామం లోపల రెండు పేపర్లు చర్చకు వచ్చాయి. ప్రతీ పేపర్ని మేఘనాథ్, మూఢే శ్వర్, చోర్ చర్చించటం మొదలుపెట్టారు వాళ్లు ఎంతసేపు మాట్లాడినా ఏం మాట్లాడు తున్నారో తెలియలేదు. కాని ప్రతి ఒక్కరు మిగిలిన వాళ్లని ఖండిస్తున్నారు. వాళ్ల చేతుల్లో కత్తుల్లేవు గాని, లేకపోతే వాళ్లు నిజంగానే కాళ్లో చేతులో ఖండించే విధంగా కనిపించారు.

కాఫీ విరామం తరువాత భోజనానికి ముందు చర్చ మరింత ఉధృతం దాల్చింది. మేఘనాథ్ ఏదో చెప్తుంటే చోర్ అది సరైంది కాదని సమాంత రంగా సంభాషించటం మొదలుపెట్టాడు. చోర్ వేదికమీద మాట్లాడుతుంటే మూఢేశ్వర్ అక్కడకు వెళ్లి చోర్‌ను వేదికమీదనుంచి తోసేసి, ఏదేదో చెప్పాడు. చోర్ మూఢేశ్వర్‌ని తోద్దామని చూసాడు కాని మూఢేశ్వర్ 850 న్యూటన్ల బరువున్నాడు 85 కిలోగ్రాముల ఘన పదార్థం వుందతని దేహంలో. అంచేత కుదరలేదు.

కాని తరువాతి పేపర్ చర్చకు వచ్చినప్పుడు, చోర్ అసలు విషయం వదిలేసి మూఢేశ్వర్ అంత క్రితం పేపర్ గురించి చెప్పిందంతా తప్పన్నాడు. గాలం సభను ఎంతో అదుపులోకి తెచ్చాడు. మధ్యలో ఒకట్రెండుసార్లు గోపాల్రావ్ నేనూ మాట్లాడ్తా నని చెయ్యెత్తాడుగాని కాలం సరిపోనందువల్ల చర్చ కుల సంఖ్య ఎక్కువైనందువల్ల గాలం అవకాశం యివ్వలేదు. చోర్, మూఢేశ్వర్, మేఘనాథ్‌ల విషయంలో అవకాశం యివ్వటం అన్న ప్రసక్తిలేదు. వాళ్లే తీసేసుకుంటున్నారు తిన్నగా వేదికమీదకు వెళ్లి.

గాలానికి బెంగ పట్టుకుంది. మధ్యాహ్నం సత్యనారాయణరాజు పేపరుంది. ఇల్లా వుంటే అతని పేపరు రసాభాసవుతుంది. కుర్రాడసలే రాజకుమారివైపు మొగ్గు చూపుతున్నాడు కూడాను. ఈ రసాభాసవటం తను అధ్యక్షుడుగా వున్నప్పుడు జరిగితే బావుండదు. ఏమన్నా చెయ్యాలి! అను కున్నాడు రామరాజు గాలం.



*(గత సంచిక తరువాయి)*

## మూగబోయిన సభ కథ

మధ్యాహ్నం కార్యక్రమం ముందర గాలం బాడ్జీలు పెట్టుకున్న అబ్బాయిల్తో చెప్పి యేదో తీగలున్న పెట్టె తెప్పించాడు. ఒక మీట తన దగ్గర పెట్టుకున్నాడు గాలం. మధ్యాహ్నం సభ ప్రారంభిస్తూ పొద్దున్న చాలామంది చాలా ముఖ్య మైన విషయాలను గురించి చర్చించినా వ్రాత మూలకంగా యివ్వలేదని యివ్వాలని కోరాడు. "అట్లాగే వెళ్లేలోపల యిస్తాం" అన్నారు యివ్వాల్సినవాళ్లు. ఆరోజు మధ్యాహ్నం చాలా యింటెరెస్టింగ్ పేపర్లున్నాయని వాటిలో డాక్టర్ సత్యనారాయణరాజు దొకటని అన్నాడు గాలం ఉపోద్ఘాతంలో.

ఆ తరువాత పేపర్లు చర్చకు వచ్చాయి. గోపాల్రావ్ అనుమానంగా చెయ్యెత్తాడు. "యాస్! డాక్టర్ గోపాల్రావ్" అన్నాడధ్యక్షుడు. గోపాల్రావ్ ఆశ్చర్యపోయాడు తనకి నిజంగానే ఛాన్సొచ్చింది. గోపాల్రావ్ మైకు దగ్గరకు వెళ్లి తను మధ్యాహ్నం లంచ్ సమయంలో కాయితంమీద వ్రాసుకొచ్చింది చదివి, ఆ కాయితం జాగ్రత్తగా గాలం చేతిలో పెట్టాడు ఇంకెవరూ మాట్లాడలేదు ఆ పేపర్ మూఢేశ్వర్‌ది.

మూఢేశ్వర్ జవాబిస్తూ తన పేపర్లో తనే ఒప్పుకున్నట్టుగ తన సొల్యూషన్ ఎక్స్ నెగటివ్ అయినప్పుడు వర్తించదని, అయితే గోపాల్రావ్ చెప్పిందాన్ని బట్టి చూస్తే ఎక్స్‌పాజిటివ్ అయి నప్పుడు కూడా వర్తించదని తెలుస్తోందని, దానికి తను కృతజ్ఞుడినని, అయినప్పటికి తన పేపరు విలువ పెరిగిందేకాని తగ్గలేదని అన్నాడు.

"అంటే ఎక్స్ సున్నా అయినప్పుడు వర్తిస్తుం దన్నమాట" అనుకున్నాడు బిగ్గరగా సత్యనారాయణ రాజు. ఆపైన బిగ్గరగా నవ్వాడు. సభలో పెద్ద తలకాయలు కందులో నవ్వడానికి పెద్ద జోకేం కన్పించలేదు. అల్లా నవ్వటం మొదలుపెడితే తమ పేపర్లన్నింటికి కూడా నవ్వచ్చు. నవ్వడం ఏం మర్యాదా!

సత్యనారాయణరాజు పేపర్ చర్చకి వచ్చినప్పుడు అందరు పెద్దలు దాన్ని బాయికాట్ చేసారు. మేం గుర్తించకపోతే నీ పేపర్‌కి విలువ రాదు జాగ్రత్త అన్న ధోరణిలో తన పేపర్ ఎవరికీ ఉత్సాహం కలిగించకపోవడం చూసి సత్యనారాయణరాజు బాధ పడ్డాడు. గోపాల్రావ్ ఆ సమయంలో లేచి "ఇంత మంచి పేపర్, చాలా అన్నోటిస్‌డ్‌గా పోతోందని, భారతదేశంలో వున్న పరిస్థితులు మెరుగుపరచ టానికి ఒక సైంటిస్టు చేసిన ప్రయత్నం ఎంత చిన్నదైనా, ఎంత కొద్ది మార్పు తెచ్చేదైనా అది గొప్పదని, అదే రిలవెంట్ రిసర్చని ఆవేశంగా మాట్లాడాడు.

సభ సాయంత్రం టీ బ్రేక్ అవకుండానే ముగిసిపోయింది.

"ఏంట్రా గోపన్నా ఇవాల్టి విశేషాలు" అనడి గాడు సిద్దయ్య టీ యిచ్చేచోట.

"ఇవాళ మధ్యాహ్నం సదస్యంలో అందరికి వున్నట్టుండి మూగతనం వచ్చింది అదే విశేషం డాక్టర్ గాలం ఏదో మంత్రం వేసాడు" అన్నాడు గోపన్న.

ఆ మంత్రం యేమిటో తెల్సుకోవాలని సిద్దయ్య తొందరపడ్డాడు. ఆ మంత్రం తెలిస్తే పంచాయితీల్లో, జిల్లా పరిషత్తుల్లో చాలామంది నోళ్లు మూయించచ్చు. రామరాజు దగ్గరకు వెళ్లి సిద్దయ్య "పిల్లో డేంటంటున్నాడు పిల్ల గి నచ్చిందా?" అనడిగాడు.

రామరాజు తలూపాడు.

"నచ్చకేటవుద్దిలెండి. పిల్ల బంగారుబొమ్మ ఇంతకు రిసెర్చిలో వుంటాడటా! వుంటే ఓ కంట కనిపెట్టుకునుండటానికి మీరున్నారాయె అదే బావుంటుంది లేదూ! రాజకీయాల్లో దిగుతానంటే ఓ మాట నా చెవినెయ్యండి నే ట్రెయినింగిస్తా. మా గోపన్నకి నేనెలాగూ పనికి రాను మా అల్లుడికి మీ ట్రెయినింగూ! మీ అల్లుడికి నా ట్రెయినింగూ! ఎల్లావుంది?"

"నేనేమిటో అనుకున్నానుగాని మీ గోపన్న చాలా బుద్ధిమంతుడండీ." అన్నాడు రామరాజు. గంటక్రితం గోపాల్రావ్ సత్యనారాయణరాజుని పొగుడ్తూ ఆవేశంగా మాట్లాడటం చూసాక రామరాజుకి గోపాల్రావ్ అంటే అభిమానం కలిగింది.

"అన్నట్టు మా గోపన్న, మీ సభలో వున్న ట్టుండి సైంటిఫిక్కోళ్లందరికి మూగతనం వచ్చే సిందని చెప్పాడు. ఇందిరా గాంధీ కాని సభ కొచ్చిందా?" అని మనసులో మాటడిగాడు సిద్దయ్య.

ఆ మాట వింటూనే గాలం పకాపకా నవ్వే సాడు. "లేదండి. ఎవడిష్టం వచ్చినట్టు వాడు చెత్త వాగెయ్యటం అదంతా రాసి కాయితంమీదివ్వం డని అడిగితే అల్లాగే అని యివ్వకపోవటం చూస్తుంటే నాక్కోపం వచ్చింది ఇదంతా వీళ్ల సభలో మూర్ఖుల్ని ఇంప్రెస్ చెయ్యాలని ఆడుతున్న నాటకంకదా అనిపించింది. అందుకని మధ్యాహ్నం ఎవరైన ఏదైనా మాట్లాడితే అది కాయితంమీద రాసివ్వాలని యివ్వకపోయినా బెంగ లేదని, టేపు రికార్డర్ తెచ్చి రికార్డు చేస్తానని దానిబట్టి నేనే రాస్తానని పెద్దతలకాయల చెవుల్దగ్గరో మాటే సాను. అదే మంత్రం. చాలామంది రికార్డులో లేకపోతే చాలా స్టేట్‌మెంట్లిస్తారు. న్యూస్‌పేపర్ రిపోర్టర్లు, మంత్రుల దగ్గరకు పోయేటప్పుడు టేపురికార్డర్లెందుకు తీసుకువెళ్లరో!" అన్నాడు.

సిద్దయ్య బెంగపెట్టుకున్నాడు. టేపు రికా

ర్ధర్లు కాదుగాని అమెరికా లాంటి దేశమే అట్టుడికి పోతోంది. నిక్సన్ అంతటివాడు తట్టుకోలేక పోయాడు. సుబ్బారెడ్డి దగ్గరగాని ఓ మిషన్ లేదుకదా !

## వినోదం

మణి ముస్తాబయ్యేసరికి కాన్వెన్సువారి బస్సొచ్చింది. మణి, సిద్దయ్య, గోపన్న బయల్దేరారు. ఆ రోజు డాన్స్ ప్రోగ్రాం ఉంది. సిద్దయ్యని ఎవరూ పిలవలేదు. అందుకని అతన్ని తీసుకువెళ్లటానికి గోపన్న మొహమాట పడ్డాడు. "అట్టాంటి బెంగలేం పెట్టుకోకు అక్కడ నీలాంటోళ్ల కంటే నాలాంటోళ్లే ఎక్కువుగుంటారు. అయినా నువ్వు నన్ను తీసుకెళ్లేదేంట్రా గోపన్నా. నేనే వస్తున్నా! ఇవాళ తప్పకుండా రమ్మని మంత్రిగార్చెప్పారు ఆయనా వస్తారంట. ఆయన్తో నేను చాలా విషయాలు మాట్టాడాలి." అంటు సిద్దయ్య బయల్దేరాడు.

బస్సు ఏడున్నర గంటలకల్లా ధియేటర్‌కు చేరింది గోపాల్రావ్ మణి వెళ్లేసరికి వాళ్ల సీట్లలో ఎవరో కూర్చున్నారు. ఇదేమిటంటే "మీరు రారనుకున్నాం. పోయిందేముంది! మీరిక్కడ కూర్చోండి" అంటూ తీసుకువెళ్లి మరోచోట కూర్చోబెట్టారు. ముందరగా చేసుకున్న ప్లానింగ్ అంతా ఆర్గనైజర్స్‌కి వ్యర్థం అయింది.

"ఎందుకిల్లా ఇష్టమొచ్చినట్టు కూర్చోబెడుతున్నారు ?" అని అడిగాడు గోపాల్రావ్ ఓ స్వచ్ఛంద సేవకుడిని

"ఊళ్లో పెద్దలు ఇన్విటేషన్‌కి అయిదుగురు చొప్పున అతిథుల్ని పట్టుకువచ్చారు ఈ ధియేటర్లో అంతమందికి చోటు లేదు వచ్చినవాళ్లని పొమ్మనడం ఎల్లా? అందుకని ఇల్లా సర్దుతున్నాం." అన్నాడతను

"వాళ్లల్లా ఎందుకు తెస్తారు ?"

"ఆర్గనైజర్స్‌లో కొందరు ఫరవాలేదు అందర్నీ తీసుకురండి, మే మేదో విధంగా సర్దేస్తాం అంటూ భరోసా ఇస్తారు."

గోపాల్రావ్‌కి తను సిద్దయ్యని తీసుకురాకుండా ఉండాల్సింది అనుకున్నాడు. ఆ మాటే మణితో అన్నాడు.

"ఇంతమందిలో మా నాన్నొక్కడే మీకు అలుసుగా దొరికాడు. మా నాన్నొక్కడూ మానేస్తే వీళ్ల ప్రాబ్లెమ్ సాల్వ్ అయ్యేదా? అయినా మా నాన్నేం ఇంకా లోపలికి రాలేదుకదా ? అయినా ధియేటర్లో చోటులేదు. నాన్న గేటు కవతలే ఉన్నాడు చూడండి" అంది మణి. మణి క్కోపం వచ్చింది. గోపాల్రావ్‌కి అర్థమైంది. అందుకని మరింక మాట్లాడకుండా ఉండిపోయాడు. కార్యక్రమం గంట ఆలస్యంగా మొదలైనాకూడా నోరెత్తలేదు. కాని చుట్టుపట్లవాళ్ళ అనుకుంటుంటే కారణం తెల్సుకున్నాడు.

ఆ రోజున కుమారి షర్మ కథక్ నాట్యం చెయ్యబోతోంది. ఆ పిల్లకి తబలా వాయించేవాడు, తల మాసినవాడులాంటి హంగుదారులేకాక నాట్యశ్రీ లాంటి బిరుదులు, విదేశాల్లో వచ్చిన మెడల్స్ ఉన్నాయి. చాలా కాలంగా మంత్రిగారా పిల్ల గజ్జె కట్టినప్పుడు చూడాలని ముచ్చట పడ్తూవచ్చారు. ఎప్పటికప్పుడు పెరిగే ధరలు, పెట్టాల్సిన కంట్రోల్స్, సమ్మెలు, విదేశీ పర్యటనలు మొదలైన వాటితో కుదరలేదు అందుకని ఆయన ఆరునూరైనా ఇందిరాగాంధి ప్రభుత్వం పడిపోయినా ఆ ప్రోగ్రాం చూడ్డానికే నిశ్చయం చేసుకున్నారు అందుకని తను వచ్చేవరకు ప్రోగ్రాం మొదలవకుండా చూడమని సెక్రటరీకి చెప్పారు. మంత్రిగా రంతటివాడే చూద్దామని ముచ్చట పడ్తున్నాడంటే ఆ ప్రోగ్రామ్ చాలా బాగుండి ఉండాలని ఆ సెక్రటరీ అనుకుని తన డెప్యుటీతో నేను, మంత్రిగారు ఆ ప్రోగ్రాంకి మా కుటుంబాలతో వస్తున్నామని ఏర్పాట్లు చూడమని చెప్పాడు. ఆ కబురు చివరికి అందిన లా అండ్ ఆర్డర్‌వాళ్ళు, మొత్తం పాతిక మంది ఆ డాన్సు చూడ్డానికి వస్తున్నారని ఏర్పాట్లు చెయ్యమని ఇద్దరు జమాజెట్టీల లాంటి మనుషుల్ని పంపించారు. వాళ్ళు చూసిరమ్మంటే కాల్చివచ్చే రకాలు. అల్లా రెండు మూడు సార్లు కాల్చటం వీళ్ల ఎక్సెస్‌లు గురించి విచారించాలని ప్రతిపక్షంవాళ్ళు పట్టుపట్టడం, ఎన్‌క్వైరీలు వెయ్యటం, వాళ్ళు వీళ్ళు మోతాదు మించలేదని కమిటెడ్ రిపోర్టులు వ్రాయటం జరిగింది. ఇంతకు వాళ్లిద్దరు చకాచకా అని ఎకాఎకిని స్టేజిమీదకు వెళ్లిపోయి ఎవరూ తెర తీయకుండా తాళ్ళు పుచ్చుకుని నిలబడ్డారు.


"ప్రజలు తెర తీయగరాదా" అంటూ పాడటం మొదలుపెట్టారు. "ఇదేదో పాట ఎవర్తో సెంటినరీలో విన్నాం బాగానే ఉంటుంది కాని ఇప్పుడీ మద్రాసీపాట పాడాల్సిన అవసరం లేదు" అంటూ ఆర్గనైజర్స్ కోప్పడ్డారు.

ఎల్లాగైతేనేం ప్రోగ్రాం ఎనిమిదింటికైతే తొమ్మిదయ్యేసరికి మంత్రిగారొచ్చారు. ఆయన్తో వచ్చినవాళ్లు పాతికమంది, ధియేటరు బయట కలిసిన సిద్దయ్యతో వెరసి మొత్తం ఇరవైఆరుమంది లోపలికి వచ్చారు. మంత్రిగారు ఎడంవైపు వాళ్లకి, కుడివైపు వాళ్లకి టాపులేని కార్లో నిలబడి దండాలు పెడ్తూ పోయినట్టు, దండాలు పెట్టుకుంటూ స్టేజి వద్దకు నడిచారు. అక్కడ మొత్తం ఇరవై ఏడు మందికి చోటు లేదు. అందుచేత వీళ్ళకి జమాజెట్టీలకి కలిపి మొత్తం ముప్ఫై కుర్చీలు స్టేజిమీదే ఒక పక్కగా వేశారు, ఆర్గనైజర్స్. మంత్రిగారి ఆశీర్వాదంతో కార్యక్రమం మొదలైంది.

కుమారి షర్మ రంగస్థలం మీదకు వచ్చింది. ముందస్తుగా మంత్రిగారికి నమస్కరించింది. ఆపైన ముఖ్యులకి, ఆపైన దేవుడికి, గురువుకి నమస్కారం పెట్టింది. తరువాత మైకు పట్టుకుంది. క్రితంసారి తను విదేశాలు వెళ్లినప్పుడు, వెళ్లడానికి క్లియరెన్సు బాధలు తిరిగి రావటానికి కస్టమ్స్ బాధలు చాలా పడ్డానని చెప్పి మరో రెండు నెలల్లో తను తిరిగి విదేశాలు వెళ్లదల్చుకున్న విషయం చెప్పి ఆ విషయంలో మంత్రిగారు సహాయం చెయ్యాలని కోరింది.

## యువతరం

నందిగామ కె. వి. ఆర్. కాలేజీ విద్యార్థి సంఘం కార్యదర్శి మహమ్మద్ ఆలీకి, సామాజిక వికాసం కలిగించే యితివృత్తం గల చలన చిత్రాలంటేనే యిష్టం. 'మరుపురాని మనిషి' సినిమా నచ్చింది. విద్యార్థి నాయకుడు కనుక ఆదర్శప్రాయంగా వుండా



లనే ప్రయత్నం చేస్తుంటాడు. చురుకుగా కలుపుగోలుగా, పది మంది పెద్దవాళ్లతోను పరిచయాలు చేసుకొని మాట్లాడాలని ఉబలాట పడే ఈ యువకునికి మంత్రులను చూసే అవకాశం చాలాసార్లు కలిగిందికాని — మహా నాయకులను చూడాలనిపిస్తుందని చెప్పాడు.

మహమ్మదాలీ రూపాయికి చిల్లర దొరకడం మహాకష్టమైన యీ కాలంలో చిల్లర కావాలంటే దగ్గర్లో గల 'స్టాల్'కు పోయి వార్తాపత్రిక కొంటానని చెప్పాడు. పత్రికల్లో యీ దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రజలు ఏవిధంగా బ్రతుకుతున్నారు అన్న అంశానికి సంబంధించిన విశేషాలను మొదట చదువుతాడు గ్రంథాలయానికి లైబ్రరీలకి వెళ్లటం అలవాటుంది. జాతి చరిత్ర సంస్కృతి పీటికి చెందిన గ్రంథాలు, మామూలు నవలలు రెండు రకాలు చదువుతాడు వేష భాషలలో సీదా సాదాగా కనపడే ఈ యువజన నాయకుడు ఊర్వశి శారదని చూశాడు. సినిమా 'స్టార్స్'ని చూసి వారి అనుభవాలు కొన్ని వాళ్ల నోటివెంట వినాలనుంటుందిట !

సైకిల్ అలవాటుంది. వాళ్ల కాలేజీలో పెద్ద మైదానం వుంది. క్రికెట్ బాడ్‌మింటన్ లాంటి ఆటలు ఆడేందుకు అవకాశం కల్పించుకునే ప్రయత్నం చేసే 'ఆలీ'కి "యిన్‌డోర్ గేమ్స్" అయిన చదరంగం క్యారమ్స్ అంటే యిష్టం "చదరంగం జాతీయక్రీడ అని భావిస్తున్నాను" అన్నాడు. అమ్మాయిలను అబ్బాయిలను కూడా సోదరభావంతో స్నేహ వాత్సల్యంతో చూస్తాను అన్నాడు మహమ్మద్ ఆలీ. బుకింగ్ ఆఫీసుల వద్ద క్యూలో నిలబడటం నామోషి అనుకోడు సత్య హరిశ్చంద్రుడంటే యిష్టమేనా ? అంటే ఆయన పుట్టిన యీ దేశంలో పుట్టినందుకు గర్విస్తాను అన్నాడు. ఆహారపు అలవాట్లు మార్చుకొంటే తిండిగింజల కొరత తీరుతుంది అన్న మాటలో యేదైనా సత్యముంటే — వరి అన్నానికి బదులు గోధుమ అన్నం లేదా రొట్టెలుమాత్రమే గాదు, మన దేశంలో పండే యితర కాయధాన్యాలేవైనాసరే తింటాను అన్నాడు. అధిక ధరలకు రెండు కారణాలున్నాయి యీ కాలేజీ సంఘ నాయకుని దృష్టిలో. (1) ప్రభుత్వ విధానాలు, (2) స్వార్థపరుల దొంగ మార్కెట్ నిల్వలు—మంచి అలవాట్లు సత్ ప్రవర్తన, యువజన జీవితంలో ఎంత విలువైనవో గ్రహించినట్లు కనపడుతున్న ఈ యువకునికి మంచి భవిష్యత్ నాకాంక్షించుతున్నాను.

[ వీ రా జీ ]

# సినిమా

(26 వ పేజీ తరువాయి)

## సత్యచిత్రలో అవార్డు విన్నర్స్

"తాసిల్దారుగారి అమ్మాయి" చిత్రాన్ని నిర్మించిన సత్యచిత్ర నిర్మాతలను గిరి రోడ్డులోని వారి ఆఫీసులో కలిశాను ఆఫీసు గదిలో కాశీనాధుని విశ్వనాథ్ గారు, ముళ్లపూడి గారు కనిపించారు. వీరిద్దరూ అవార్డు విన్నర్సు మరొక 'విజేత' శోభన్‌బాబు కథానాయకుడు

సత్యచిత్ర యొక్క షూటింగు కార్యక్రమం ఆగస్టు నుండి ఆరంభమవుతుంది అని సత్యనారాయణ, సూర్యనారాయణగార్లు చెప్పారు

జాక్‌పాట్‌ను దక్కించుకోవాలన్న కోర్కె వుండబట్టే, యింతకాలం ఆగారేమో అనిపిస్తుంది

## విశ్వనాథ్ కథకు మూడు భాషల్లో డిమాండ్

విఖ్యాత దర్శకుడు విశ్వనాథ్‌గారి అపూర్వ సృష్టి "ఓ సీత కథ"కు మూడు భాషల్లో నిర్మాణ యోగ్యత లభించింది తమిళం, కేరళం, కన్నడం భాషలలో చిత్ర నిర్మాణం మొదలైంది

హిందీ హక్కుల కోసం పోటీలు పడుతున్నారు కూడా

## కృష్ణకు మేల్జేసే చిత్రాలు

నాకు తెలిసి అయిదు వున్నాయి ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ వారి "కొత్త కాపురం", రవి కళా మందిర్ వారి 'గాజుల కిష్టయ్య' మల్లికార్జునరావుగారి "రక్తసంబంధాలు", ... గారి "చీకటి వెలుగులు", వెంకటరమణా పిక్చర్స్ వారి "జన్మ జన్మల బంధం"



పైన పేర్కొన్న అయిదింటిలో, ఏ ఒక్కటి మరొక్క పాత్రతో సంబంధం లేనిది అవడంచేత, ప్రతి పాత్ర ప్రత్యేకతను గొనియుండడంచేత, అయిదు చిత్రాలు ప్రజలను ఆకర్షించగలవని, కృష్ణ నటనకు ప్రశంసలు లభించగలవని నమ్ముతున్నాను

కొత్త కాపురానికి పి చంద్రశేఖరరెడ్డి, గాజుల కిష్టయ్యకు ఆదుర్తి సుబ్బారావు, రక్తసంబంధాలుకు మల్లికార్జునరావు, చీకటి వెలుగులుకు కె ఎస్ ప్రకాశరావు, జన్మ జన్మల బంధంకు పి సి రెడ్డి దర్శకులు

కొత్త కాపురంలో భారతి, గాజుల కిష్టయ్యలో కొత్తనటి జరీనా జంటగా నటించారు "చీకటి వెలుగులు, జన్మ జన్మల బంధం" చిత్రాలలో వాణిశ్రీ నాయిక రక్త సంబంధాలుకు మంజుల నాయిక

ఈ అయిదు గాక, పూర్ణిమా పిక్చర్స్ వారి చిత్రం కృష్ణ అంతస్తును అధికం చెయ్యగలదు ఈ చిత్రానికి సి ఎస్ రావు దర్శకుడు మంజుల హీరోయిన్

— శ్రీనివాస్

---

ఆ పైన తబలా అసామి చేసే ప్రతి సవాలుకు ఏం జవాబిస్తే నృత్యం కథక్ గొప్పతనం గురించి చెప్పింది ఓ అయిదు నిముషాలు నృత్యం జేసింది ఆ పైన తను చేసే సవాల్‌కి తబలా అతను జవాబిస్తాడంది ఒక్లా పోటీ పడ్తూ మరో అయిదు నిముషాలు నాట్యం చేసింది ఈ విధంగా మొత్తం రెండు గంటల సమయంలో ఉపన్యాసాలు నలభై అయిదు నిముషాలు, దండలు గట్టా వేయించుకోడం పావుగంట, నాట్యం ఓ గంట కాలాన్ని ఆక్రమించాయి

ఆ విదేశాలు వెళ్లొచ్చిన కళాకారులంతా అక్కడి ప్రేక్షకులకి ఉపోద్ఘాతాలిచ్చి ఆ పైన నాట్యం చెయ్యటం అలవాటవుతుంది ఆ అలవాటు వీళ్లు ఇండియా వచ్చినా మర్చిపోరు దాంతో ప్రేక్షకులకి బోరు కొడుతుంది అందుకనే గోపాల్రావ్ బోరెత్తిపోయాడు మణికి మాత్రం ఇదే నచ్చింది మైకు ముందరికి ఆ అమ్మాయి వచ్చి ఉపన్యాసం ఇవ్వటం మొదలుపెట్టినప్పుడల్లా తల ఇటూ అటూ తిప్పి ఓసారి నెక్లెస్‌లు, మరో ఉపన్యాసప్పు విశ్రాంతిలో చెవుల దుద్దులు, మరోసారి గాజులు ఇల్లా అన్ని రకాల ఫేషన్సు స్టడీ చేసింది

అడవి కాచిన వెన్నెల వృధాపోకుండా దాన్ని చూస్తూ కూర్చున్న సమయంలో గోపన్నతో "ఇవాల్టి ప్రోగ్రాం చాలా బాగుంది కదా!" అని అడిగింది

"అయిపోయిందా? లేక అవుతున్నదా?" అని అడిగాడు గోపన్న మణి జవాబు చెప్పలేదు "ఫీ పోండి!" అంది వాణిశ్రీలాగా

## కాన్ఫరెన్సుల తిరునాళ్లు

### చివరి రోజు

కాన్ఫరెన్సు చివరి రోజున గోపాల్రావు వెళ్లేసరికి సెషన్ అరగంట ఆలస్యంగా మొదలవుతుందని తెల్సింది పొద్దున్న లేడీస్ కండక్టెడ్ షాపింగ్ చెయ్యటానికి ఏర్పాట్లు చేస్తున్నారు కాన్ఫరెన్స్ బస్సులలో గైడ్సు తీసుకువెళ్తారని చెప్పారు

ఆడవాళ్ల వెంట మొగవారు కూడా వెళ్ల ఎచ్చు వనదంతో, గాం, సత్యనారాయణరాజు వగైరా మొగవాళ్ల స్వంతానికి ఆడవాళ్లు లేనివాళ్లు కూడా అర్జెంటుగా పరిచయాలు చేసుకుని భాభీ, బెహన్ అంటూ ఉన్న ఆడవాళ్లతో బయల్దేరారు

మధ్యాహ్నం డెలిగేట్స్‌కి ఊళ్లో ఉన్న లాబొరేటరీస్‌కి విజిట్స్ ఏర్పాటు చేసారు పొద్దున్నతో సైంటిఫిక్ సెషన్స్ పూర్తవుతాయి ఆ మర్నాడు కూడా ఉండేవాళ్లకోసం ఋషీకేశం, హరిద్వారం వెళ్లే ఏర్పాట్లు చేసారు ఆ రోజు పొద్దున్నకి ఉన్న పది పేపర్ల రచయితల్లో నాలుగు పేపర్ల రచయితలే కాన్ఫరెన్సుకు వచ్చారు వాళ్ళు మొత్తం ఏడ మంది అందులో గోపాల్రావ్ ఉన్నాడు ఆనాటి కార్యక్రమాన్ని నడిపించడానికి మూర్తేశ్వర్‌ని ఎన్నుకున్నారు మొత్తం ఎనిమిది మంది తేలారు మూర్తేశ్వర్‌కి తనకూడా షాపింగ్‌కి వెళ్లాలని ఉంది యు ఎన్ ఉద్యోగం వచ్చేటట్టు చూసుకోవాలి అది వచ్చేటట్టే ఉంది కాని ఆ ఉద్యోగం ఇప్పించే మనిషి అమెరికాలో ఉన్న పెళ్లానికి చీర కొనడానికి ఓ బెహన్‌తో వెళ్తున్నాడు మూర్తేశ్వర్ తన భార్యని కూడా పంపుతున్నాడుగాని, తనుకూడా ఉంటే ఎందుకైనా మంచిదని అతనికి తోస్తోంది

ఆ మాట తోచినప్పుడు మరో మాట తోచడంలేదు

అందుకని సభ ప్రారంభిస్తూ "షాపింగ్‌కి వెళ్లే బస్సులు మరో అరగంటలో బయల్దేరబోతున్నాయి మనం మొత్తం ఎనిమిదిమందిమి ఇక్కడున్నాం మిగిలిన వాళ్లంతా మనల్ని మన కర్మానికి వదిలేసి ఊరుమీద పడ్డారు, పడబోతున్నారు మీలో ఎవరైనా ఇతర్ల పేపర్లు చర్చించదల్చుకుంటే కాయితంమీద ఇప్పుడే రాసివ్వండి" అని మొదలుపెట్టాడు ఎవరూ ఇవ్వలేదు ఎవరికీ ఉత్సాహంగా లేదు "అయితే సభ ముగిసింది ఎందుకంటే మీరు పేపర్లు ప్రెజెంట్ చేసినా డిస్కస్ చెయ్యడానికి ఎవరూ లేరు" అంటూ స్పష్టి పలికాడు

బస్సులో మణి పక్కన కూర్చున్న గోపన్న స్వగతం శివాజీగణేశన్ డైలాగు అందుకున్నది "ఎందుకిల్లా జరిగింది! తను ఈ కాన్ఫరెన్సులో చదవాలని నేను నెల రోజులుగా అన్నం నీళ్లు మాని పేపరు రాసుకొస్తే ఆఖరికి వినే నాధుడే లేకపోయాడు! ఇన్ని వందలమంది ఇన్ని వందలమైళ్ళు, ఎన్ని వేల రూపాయలు మొత్తంమీద తగలేస్తూ వచ్చిందెందుకు? ఈ సంకతో అందర్నీ కలుసుకోడానికా? ఈ రోజు కాన్ఫరెన్సులో చదివే పేపర్ల కంటే ఆడవాళ్లతో షాపింగే ఇంతమంది సైంటిస్టులకి నచ్చిందా? సైంటిస్టులు ఇంత చపలబారు మనుష్యులా? వీళ్లమీదా దేశం ఇన్ని ఆశలు పెట్టుకున్నది? ఈ కాన్ఫరెన్సుల్లో చర్చలన్నీ నోరున్నవాడిదే రాజ్యం అన్నట్లు జరిగాయి కొళాయి దగ్గర నుంచి నీళ్ళు తెచ్చుకోడం కాన్ఫరెన్సులో పేరు తెచ్చుకోడం ఒకటేనా? మన దేశం బాగుపడదా? పడకపోతే నేనే తిరిగి అమెరికా వెళ్లిపోతే పోతే పోతాను" [అయిపోయింది]